RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam



# ఉదయం



Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 ‖ సంచిక : 77 ‖ ఆదిలాబాద్ ‖ మంగళవారం,జూలై 22, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

## జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్? వ్యాధులపై అప్రమత్తత, రేషన్? కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పహల్గాం ఉగ్రదాడి ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు విపక్షాల పట్టు సభలో పెద్ద ఎత్తున నినాదాలు..సభ వాయిదా

న్యూ డిల్లీ జూలై 21 : పహల్గాం ఉగ్రదాడి ఘటన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ను కుదిపేస్తోంది. ఈ ఘటనపై చర్చించాలంటూ విపక్షాలు లోక్‌సభలో నిరసనకు దిగారు. దీంతో దిగువ సభలో గందరగోళం నెలకొంది. స్పీకర్ ఎంత చెప్పినా సభ్యులు వినకపోవడంతో లోక్‌సభ ను వాయిదా వేయాల్సి వచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశామయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమయ్యాయి. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టారు. పహల్గాం ఉగ్రదాడి ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలంటూ పట్టుబట్టారు. అయితే, ప్రశ్నోత్తరాల తర్వాత వాయిదా తీర్మానాలపై చర్చ చేపడదామని స్పీకర్ ఓంబిర్లా నచ్చజెప్పారు. అయినా ఎంపీలు వినిపించుకోలేదు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. విపక్షాల నిరసనల మధ్యే లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.



సీఎంకు ధన్యవాదాలు... హైదరాబాద్ : కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ కు సంబంధించిన జీవో నంబర్ 49ని ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన నేతలు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఆదివాసీ సంఘాల నాయకులు.

## గిగ్ వర్కర్ల పాలసీపై అధికారులకు సీఎం సూచనలు



హైదరాబాద్ : రాష్ట్రంలోని గిగ్ వర్కర్ల (జుమోటో, స్విగ్గీ వగైరా) సంక్షేమం, అభివృద్ధి, కనీస వేతనాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గిగ్ వర్కర్ల ప్రతిపాదిత పాలసీని అధికారులు.. సీఎంకు వివరించారు. వారికి చట్టబద్ధమైన గుర్తింపునిచ్చే అంశాన్ని పాలసీలో ప్రతిపాదించాలని కోరారు. సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఆ పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్ లైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్స్యూరెన్స్ సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

### గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమంలో భాగంగా ఎంబీబీఎస్ విద్యార్థిని సుస్మితకు ఆర్థిక సహాయం చేసిన డాక్టర్లకు కేటీఆర్ కృతజ్ఞత



హైదరాబాద్ : తన జన్మదిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు నిర్వహిస్తున్న "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం మరోసారి మానవతా విలువలను చాటిచెప్పింది. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం, వెంకటాపూర్ కు చెందిన సుస్మిత హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతుంది. అయితే పేద కుటుంబానికి చెందిన సుస్మిత తన చదువు కోసం ఆర్థిక సాయం చేయాలని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ని కోరింది. సుస్మిత విజ్ఞప్తికి స్పందించిన కేటీఆర్ సాయం చేస్తానని హామీ ఇచ్చారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు నిర్వహించే "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం స్ఫూర్తితో ప్రసిద్ధ న్యూరో ఫిజిషియన్ డా. చంద్ర శేఖర్ పాతకోటి (ఎమ్‌డీ, డీఎమ్), ఆయన భార్య డా. ప్రణయ వాణి లు సుస్మిత చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని ప్రకటించారు. ఇవాళ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. దుబ్బాక మండలం రాజక్కపేట చెందిన డా. చంద్రశేఖర్ ప్రస్తుతం ముషీరాబాద్ కేర్ హాస్పిటల్, నాచారంలోని శ్రీపూజా హాస్పిటల్‌లలో వైద్య సేవలందిస్తున్నారు. సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్ న కలిసిన వైద్య విద్యార్థి సుస్మిత ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య దంపతులను అభినందించిన కేటీఆర్ వారిని శాలువాతో సత్కరించారు.

## దళిత బంధు లబ్ధిదారుల నిధులు కలెక్టర్ల ఖాతాలో ఉన్నాయి

- యూనిట్ల అమ్మకం, కొనుగోలు చెల్లుబాటు కాదు
- దళిత బంధు లబ్ధిదారులకు నిధుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ : దళిత బంధు లబ్ధిదారు ల నిధులు కలెక్టర్ల ఖాతాలో ఉన్నాయి, ఎంచుకున్న వృత్తి, వ్యాపారాలు నిర్వహిస్తూ దశలవారీగా పొందాల్సిన నిధులను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత నిధులకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తాను సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు చింతకాని మండలాన్ని దళిత బంధు పథకం కింద పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని, దళిత బంధు లబ్ధిదారులందరికీ నిధుల పంపిణీ కొనసాగుతుందని ఎన్నికల తదుపరి తాను ప్రకటించినట్టుగా ఈరోజు చెక్కుల పంపిణీ చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. చింతకాని మండలంలో మొత్తం 3,465 మంది లబ్ధిదారులు ఉండగా వారందరికీ సంబంధించిన పూర్తి నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసినట్టు వివరించారు. 3,465 మంది లబ్ధిదారులు చింతకాని మండలంలో ఉండగా ఇందులో 1,387 యూనిట్ల వారు విక్రయించడం, దారి మళ్ళించడం చేశారని దళిత బంధు యూనిట్లు ఇతరులు కొనుగోలు చేయడం, లబ్ధిదారులు వాటిని అమ్మడం చట్ట ప్రకారం చెల్లుబాటు కాదని తెలిపారు. దళిత బంధు యూనిట్లన్నిటిని జిల్లా అధికారులు విచారిస్తున్నారు. ప్రస్తుతం 214 మంది లబ్ధిదారుల విచారణ పూర్తి చేసి రెండో విడత నిధులు పొందేందుకు అర్హులని గుర్తించి వారికి చెక్కులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

ప్రస్తుతం చెక్కులు పొందిన లబ్ధిదారులు వృత్తి, వ్యాపారాలు చక్కగా నిర్వహించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. లబ్ధి పొందిన వారు చక్కగా నిర్వహించి ఆదర్శంగా నిలిస్తే మిగిలిన లబ్ధిదారులు స్ఫూర్తి పొంది అధికారులకు సహకరించి రోజున పొద్దు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

దారి తప్పిన యూనిట్ల వివరాలు ఇస్తే అధికారులు వాటిని విచారించి తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

- ఈ వారంలోనే నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు ప్రారంభం
- కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలంటూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- 20 నెలలుగా చేసిన పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని ఆదేశం
- రైతాంగంతో పాటు అన్ని వర్గాలకు కాంగ్రెస్ చేసిన మోసాలే ఎజెండాగా సమావేశాలు

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు నిర్ణయించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ లు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నేతలు పాల్గొనాలన్నారు కేటీఆర్. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీను అమలుచేయకుండా కాంగ్రెస్ చేస్తున్న మోసాలతో పాటు రేవంత్ ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు కేటీఆర్. రైతు బంధు ఇవ్వకుండా అన్నదాతలకు రేవంత్ సర్కార్ చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా వేధిస్తున్నా కూడా ఈ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనాన్ని తెలియచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి సాగునీటి నుంచి విద్యుత్ సరాఫరా దాకా అన్నదాతలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని చెప్పాలన్నారు.

రేవంత్ ప్రభుత్వ చేతకానితనంతో పాలన అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్న సంగతిని చెప్పాలన్నారు. బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ సర్కార్ ఆర్డినెన్స్ పేరుతో ఆడుతున్న డ్రామాలను ప్రజలకు విడమర్చి చెప్పాలన్నారు. ఇంతేకాకుండా వివిధ రంగాలకు డిక్లరేషన్ ల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆయా రంగాలను మోసం చేసిన తీరును వివరించాలన్నారు. వృద్ధులకు పెంచుతానన్న 4 వేల రూపాయల పెన్షన్ తో పాటు ఆడబిడ్డలకు నెలకు ఇస్తానన్న 2500 రూపాయలతో పాటు ఇతర హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న ద్రోహాలను విడమరిచి చెప్పాలన్నారు కేటీఆర్. అన్ని వర్గాల ప్రజల తరఫున గత 20 నెలల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ పైన భారత రాష్ట్ర సమితి చేస్తున్న ప్రజా పోరాటాలు, నిరసన కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేసేలా పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలను ఈ వారంలోనే ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరిగేలా చూడాలన్నారు.

## కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూత

### సీపీఐ (ఎం) సంతాపం




కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల సిపిఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. అచ్యుతానందన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది.ఆయన చిత్రపటానికి సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్. శ్రీనివాస్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ సీపీఎం ఆధ్వర్యంలో బెంగాల్ లో 34 సంవత్సరాలు, కేరళ, త్రిపుర లలో దశాబ్దాల పాటు పాలన సాగించామని, ఆ కాలంలో ఈ 3 రాష్ట్రాలలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేని పాలన అందించామని అన్నారు. కేరళ ముఖ్యమంత్రిగా పాలనాదక్షునిగా ఆయన గొప్ప ఆదర్శాలను నెలకొల్పారని అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గొప్ప సేవలందించారని తెలిపారు. ప్రజాదరణ గల ఆదర్శవంతమైన కమ్యూనిస్ట్ నేత అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ కల్గిన జీవితాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్.శ్రీనివాసరావు, కేవన్ రాజన్న జిల్లా కమిటీ సభ్యులు జి.నరేష్, ఎమ్.అజయ్ బాబు, ఆర్. అశోక్, జీ.కిరణ్, ఎన్.మారన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీల పోరాట ఫలితమే జీవో నెం.49 నిలుపుదల

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మే 30 న కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లోని 339 గ్రామాలను కుమరంభీం కంజర్వేషన్ రిజర్వ్ గా తీసుకొచ్చిన జీవో నెం 49 అమలు నిలుపుదల చేస్తూ మెమో జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నాం ఇది ఆదివాసీల పోరాటం ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని తెలియజేస్తున్నాం. ఈ జీవో అత్యంత నియంతృత్వం గా 5 వ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీ చట్టాలని, ప్రజల హక్కులను కాలరాస్తూ అటవీ శాఖ తెచ్చిందని విమర్శించారు. అయితే ప్రభుత్వం పూర్తి స్థాయిలో దానిని రద్దు చేయకుండా కేవలం అమలు నిలుపుదల చేస్తూ మెమో జారీ చేసి ఆదివాసీల మెడకు కత్తి వేలాడుతూ ఉండేలా ప్రభుత్వ చర్య ఉందని కావున ఆ జీవోని పూర్తి స్థాయిలో రద్దు చేయాలనీ రద్దు చేసే వరకు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతుందని హెచ్చరించారు.

## సంపాదకీయం

### యథేచ్ఛగా ఉల్లంఘనలు

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారులు, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యాల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోపిడీపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం పెట్టేసారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు. రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి. ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి అవకాశమిచ్చారు. ఈ జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయిస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్కో ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలోచిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ లేదు. చర్చ కూడా జరపలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు. కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించుకుని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికులు సమ్మె 8 గంటల పని కోసం జరిగింది. 1919 ఐఎల్‌ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్‌ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్‌ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల సెలవు ప్రకటించుకున్నాయి. వారానికి 30 గంటల నుండి 40 గంటలలోపే పని, దానికి అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు. మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోవడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశం లో ప్రజా, ఉద్యమ సంఘాలు ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సంఘాలు ఇటీవల జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాలు మార్పు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కటైతేనే పైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

# భారత జాతీయ పతాక నేపథ్యం

20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యోద్యమం బాగా ఊపందుకున్నప్పుడు జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించే జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుడి శిష్యురాలైన ఐరిష్ వనిత సోదరి నివేదిత భారతదేశపు మొట్టమొదటి పతాకాన్ని రూపొందించింది. ఇది పసుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండా. జెండా మధ్య భాగంలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులున్నాయి. "(భారత) మాతకు వందనం" అనే అర్థం వచ్చే బెంగాలీ మాటలు (వందేమాతరం)" ఆ జెండా మీదున్నాయి. ఎరుపు స్వాతంత్ర్య పోరాటానికి, పసుపు విజయానికి, తెల్లతామర స్వచ్ఛతకు చిహ్నాలు. 1907 లో మేడం భికాజీ కామా ఎగరేసిన జండా మొట్ట మొదటి త్రివర్ణ పతాకం1905లో జరిగిన బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ జరిగిన ఒక నిరసన ప్రదర్శనలో 1906 ఆగష్టు7 న కలకత్తాలోని పార్శీబగాన్ స్క్వేర్లో శచీంద్ర ప్రసాద్ బోస్ చే ఆవిష్కరించ బడింది. ఈ పతాకాన్ని "కలకత్తా పతాకం" అంటారు. ఈ పతాకంలో సమాన వెడల్పుతో అడ్డంగా మూడు పట్టీలున్నాయి: పైన నారింజ రంగు, మధ్యలో పసుపుపచ్చ, క్రింద ఆకుపచ్చ. పైపట్టీ మీద సగం విచ్చుకున్న ఎనిమిది తామర పూలు, క్రింది పట్టీ మీద నెలవంక, మధ్యలో దేవనాగరి లిపిలో "వందేమాతరం" అనే అక్షరాలు ఉన్నాయి. 1917 లో హోంరూల్ ఉద్యమంలో వాడిన జండా, 1907 ఆగష్టు 22 న మేడం భికాజీ కామా జర్మనీ లోని స్టుట్‌గార్ట్ లో మరో జండాను ఎగరేసింది. ఈ జండాలో పైన ఆకుపచ్చ, మధ్యన కాషాయం, అడుగున ఎరుపు రంగులు ఉన్నాయి. ఇందులో ఆకుపచ్చ ఇస్లాముకు, కాషాయం హిందూ, బౌద్ధాలకు సూచికలు. ఆకుపచ్చ పట్టీలో బ్రిటిషు భారతంలోని 8 ప్రావిన్సులకు గుర్తుగా 8 పద్మాలు ఉన్నాయి. మధ్యనున్న కాషాయ పట్టీలో దేవనాగరి లిపిలో వందేమాతరం రాసి ఉంది. అడుగున ఉన్న పట్టీలో స్థంభానికి దగ్గరగా నెలవంక, రెండో చివర సూర్యుడు ఉన్నాయి. ఈ జండాను భికాజీ కామా, వీర సావర్కార్, శ్యాంజీ కృష్ణ వర్మలు కలిసి తయారు చేసారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, బెర్లిన్ కమిటీలోని భారతీయ విప్లవకారులు దీన్ని స్వీకరించాక, ఈ జండా బెర్లిన్ కమిటీ జండాగా పేరు పొందింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మెసొపొటేమియాలో ఈ జండాను విస్తృతంగా ఉపయోగించారు. గదర్ పార్టీ జండాను కూడా అమెరికాలో భారతీయ చిహ్నంగా కొన్నాళ్ళు ఉపయోగించారు. 1917లో తిలక్, అనీబిసెంట్లు హోంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హోదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార-నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి



చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు-ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు. ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు. 1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్లు-దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సికు?లు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు. కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు. 1931లో సూచించబడిన జెండా ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. 1931లో, పింగళి వెంకయ్య రూపకల్పన చేసి, 1923లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం అని పేరున్న భారత జాతీయ కాంగ్రెస్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వాడిన జెండా, అదే సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఈ పతాకాన్ని స్వల్ప మార్పులతో - చరఖా స్థానంలో "ఆజాద్ హింద్" అన్న అక్షరాలు, ముందుకు దూకుతున్న పులి బొమ్మతో - వాడుకొంది. ఈ మార్పులు గాంధీ అహింసాయుత పద్ధతులకు, సుభాష్ చంద్ర బోస్ వీరోచిత పద్ధతులకు గల తేడాను ప్రతిబింబిస్తాయి. ఈ త్రివర్ణపతాకం భారత దేశపు గడ్డమీద మొదటి సారిగా బోస్ చేత మణిపూరులో ఆవిష్కరించ బడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొందింది. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

## జాతీయ జెండా రెపరెపలు జాతి గుండె లబ్ డబ్‌లే !

భారత జాతీయ జెండా రెపరెపలే 146 కోట్ల భారతీయుల గుండె లబ్ డబ్‌లు. దేశ ఔన్నత్యం, ఐక్యత, దేశ భక్తి, త్యాగం, జాతి గౌరవం, ఆకాంక్షలు, న్యాయం, సార్వభౌమాధికారం, శాంతి, సౌభాగ్యం, స్వేచ్ఛా స్వాతంత్ర్య పోరాటాలకు ఏకైక చిరునామాగా త్రివర్ణ పతాకం నిలుస్తున్నది. జాతీయ పతాకానికి వందనం చేస్తూ మనందరం మన దేశభక్తిని ప్రకటిస్తున్నాం, దేశాభివృద్ధికి బాటలు వేస్తున్నాం. మచిలీపట్నానికి చెందిన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య రూపొందించిన ప్రస్తుత త్రివర్ణ జాతీయ పతాకాన్ని 22 జూలై 1947న మన భారత రాజ్యాంగ సభ ఆమోదించడం, 15 ఆగష్టు 1947న భారత ప్రభుత్వం అధికారికంగా ఎగుర వేస్తూ అంగీకరించడం మన స్వతంత్ర భారత ఘన చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచి పోయింది. 22 జూలై 1947 రోజు మన జాతీయ పతాకాన్ని ఆమోదించడంతో ప్రతి ఏట జూలై 22న దేశవ్యాప్తంగా భారతీయులు "జాతీయ పతాక ఆమోద దినోత్సవం లేదా జాతీయ పతాక దినోత్సవం ( నేషనల్ ఫ్లాగ్ డే ఆర్ నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే)" రూపంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. చేనేత వస్త్రంతో మాత్రమే రూపొందించబడుతున్న మన జాతీయ జెండా 2:3 నిష్పత్తితో దీర్ఘ చతురస్రాకారంలో మూడు రంగులతో, మధ్యలో నావీ-బ్లూ రంగు అశోక చక్రం అమర్చబడి అందంగా ఉంటుంది. జాతీయ పతాకంలోని పై భాగంలో "కాషాయ రంగు", మధ్యలో "తెలుపు వర్ణం", క్రింది భాగాన "ఆకు పచ్చ రంగు" సమాన భాగాలుగా అమర్చబడి ఉంటాయి. మధ్యలో ఉన్న తెలుపు వర్ణం కేంద్రంగా నావీ-బ్లూ రంగు కలిగిన "అశోక ధర్మ చక్రం" అమర్చబడి ఉంటుంది. పై భాగాన ఉన్న కాషాయ రంగు దేశ శక్తి సామర్థ్యాలకు, త్యాగ స్ఫూర్తి, ధైర్యాలకు ప్రతీకగా నిలుస్తున్నది. మధ్యలో ఉన్న శ్వేత వర్ణం శాంతి, స్వచ్ఛత, సత్యాలను సూచిస్తున్నది. క్రింది భాగాన ఉన్న హరిత వర్ణం సమృద్ధి, హరిత సంపద, శుభ ప్రదం, సమగ్రాభివృద్ధిలను ప్రకటిస్తున్నది. మధ్య తెలుపు వర్ణం కేంద్రంగా సత్య ధర్మాలకు ప్రతీకగా అశోక ధర్మ చక్రం అమర్చబడి ఉన్నది. అశోక చక్రం ప్రగతి రథాలకు చిరునామాగా, చక్రంలోని 24 చువ్వలు స్వేచ్ఛ భారత స్ఫూర్తి, 24 గంటలు నిరంతర ప్రగతి పరుగులను ప్రకటిస్తున్నది. చక్రంలోని సారనాథ్ సింహం ధైర్య, గంభీర, న్యాయ, సుస్థిరతను సూచిస్తున్నది. 07 ఆగష్టు 1906న తొలిసారి ఆకు పచ్చ, పసుపు, ఎరుపు వర్ణాలతో కూడిన జాతీయ పతాకాన్ని అనధికారంగా కలకత్తాలో ఎగురవేశారు. 1907లో కాషాయం, పసుపు, ఆకు పచ్చ వర్ణాలతో కూడిన జెండాను బెర్లిన్ కమిటీ రూపొందించడం జరిగింది. అనంతరం అన్నీ బిసెంట్, బాల గంగాధర తిలక్‌లతో కూడిన దేశ భక్తులు ఐదు ఎరుపు చారలు, నాలుగు ఆకు పచ్చ చారలు, ఏడు నక్షత్రాలు, ఎడమ పై భాగాన యూనియన్ జాక్ సంతకంతో కూడిన పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. 1921లో జరిగిన బెజవాడ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో తెలుగు తేజం పింగళి వెంకన్న రూపొందిందని 30 రకాల పతాక నమూనాల్లోంచి ఐదింటిని అనధికారికంగా ఎంపిక చేశారు. 1931లో వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం, మధ్యలో "చరకా" చేర్చబడింది. దేశ స్వాతంత్ర్యానికి కొద్ది రోజుల ముందు నేటి మన జాతీయ పతాకానికి తుది రూపం ఇస్తూ త్రివర్ణ పతాకం మధ్య భాగంలో "చరకా"కు బదులుగా "అశోక ధర్మ చక్రం" చేర్చబడింది. ఈ జాతీయ జెండాను 22 జూలై 1947న భారత రాజ్యాంగ సభ అధికారికంగా ఆమోదించడం ఒక అపూర్వ ఘట్టంగా దేశ స్వాతంత్ర్య చరిత్రలో నిలిచి పోయింది. ప్రతి భారత పౌరుడు తన ఇంటి ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసుకోవచ్చని 2002లో కోడ్ సవరణ చేయడం, 2005లో మరి కొన్ని అదనపు వాడుకలను అనుమతించడం జరిగింది. మన జాతీయ జెండాను ఉదయం ఎగుర వేసి సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు వరకు ఉంచుకోవచ్చని, మతపరమైన సందర్భాల్లో వాడకూడదని, నేలకు గాని నీటికి గాని తగలకుండా చూసుకోవాలని, జాతీయ జెండా కన్న ఎత్తులో మరో జెండా ఉండకూడదనే నియమనిబంధనలు కూడా చేర్చబడినవి. జెండా ఎగుర వేసిన వెంటనే జాతీయ గీతాన్ని ఆలపించడం మనకు ఒక అలవాటుగా మారిపోయింది. భరతమాత గుండె సవ్వడిగా నిలుస్తున్న మన జెండాకు మనందరం వందనం చేస్తూ, దాని ప్రాభవ వైభవాలకు అనునిత్యం కృషి చేస్తూ, దాని ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ, మన జాతీయ పతాకానికి భక్తి శ్రద్ధలతో మనసారా నమస్కరిద్దాం. మన త్రివర్ణ పతాకాన్ని మదిలో నిలుపుకొని దేశాభివృద్ధి, ఐక్యత, శాంతి సామరస్యాల స్థాపనకు కృషి చేద్దాం.

# అజరామరాలు ముకేష్ పాటలు

ముకేష్ చంద్ మాథుర్ అంటే ఎవరు అని అడిగితే భారత దేశంలో దాదాపు దేశ ప్రజలు తెలియదనే అంటారు. హిందీ సినీ నేపథ్య గాయకుడు ముకేష్ పేరు తెలియని వారు దాదాపు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హిందీ సినీ గాయకునిగా సుపరిచితుడైన ముకేష్ పూర్తి పేరు ముకేష్ చంద్ మాథుర్ అంటే ఔనా అనే వారే తప్ప ఔను అనే వారు బహు అరుదుగా వుంటారు. హిందీ సినీ సంగీతానికి మరపురాని మధుర గీతాలను అందించిన విలక్షణ గాయకుడు ముకేష్. అతి పిన్న వయసులోనే లోకం వదిలి వెళ్లినా, జీవిత చరమాంకం వరకు ముఖేష్ పాడుతూనే వున్నారు. భౌతికంగా దూరమైనా, ఆయన పాడిన పాటలు అజరామరాలై, సంగీత ప్రియుల నోళ్ళలో దశాబ్దాలుగా నానుతూనే ఉన్నాయి. ముకేష్ (జూలై 22, 1923 - ఆగష్టు 27, 1976) 1950 నుండి 1970 ల మధ్యకాలంలో భారతీయ హిందీ సినిమా రంగం నేపథ్య ప్రముఖ గాయకుడు. ముకేష్, కొద్ది పాటలు పాడినా, నేటికినీ మరపురాని గాయకునిగా చిరస్మరణీయుడు. ఆయన పాటలు ఎన్నిసార్లు విన్నా, విసుగు రాకుండా ప్రతి సారీ ఆయన గాత్రంలో లీనం అవుతుండ డాన్ని బట్టి ముకేష్ ప్రత్యేకత స్పష్టం అవుతున్నది. జూలై 22, 1923న ఢిల్లీ నగరంలో జోనర్ నాద్ మాథుర్ చంద్రాణి దంపతులకు ఆరవ సంతానంగా జన్మించారు. తండ్రి ఇంజనీరుగా ఉద్యోగం చేసేవారు. ముకేష్ అక్క సుందర్ ప్యారికి సంగీతం నేర్పేందుకు ఒక పండిట్ వారి ఇంటికి వచ్చేవారు. దూరంగా ఉన్న గదిలో కూర్చొని ముకేష్ ఆ సంగీత పండితుడు తన అక్కకు సంగీతం ఎలా నేర్పిస్తున్నారో శ్రద్ధగా గమనిస్తూ తనలో తనే పాడుకుంటూ ఉండేవారు. అలా సంగీతం పట్ల ముకేష్ కు అభిమానం ఏర్పడింది. మెట్రిక్యులేషన్ పూర్తి కాగానే కాలేజి చదువుకు వెళ్లకుండా ప్రభుత్వ నిర్మాణ శాఖలో ఉద్యోగంలో చేశారు. ఉద్యోగం చేస్తూనే తన సంగీతాభిరుచికి మెరుగులు దిద్దుకునే ప్రయత్నం చేశారు. హార్మోనియం వంటి కొన్ని వాద్య పరికరాలను ఎలా వాయించాలో శిక్షణ తీసుకున్నారు. ముకేష్ దూరపు బంధువు, సినీ నటుడు మోతిలాల్ కు ముఖేష్ స్వరం కొత్తగా, వినూత్నంగా తోచింది. తండ్రి అనుమతితో ముకేషు బొంబాయి తీసుకెళ్లి పండిట్ జగన్నాథ్ ప్రసాద్ వద్ద సంగీత పాఠాలు నేర్పించారు. ఆ సంగీత పండిట్ వద్దకు హిందీ సినిమా పరిశ్రమకు చెందిన వాళ్లు వచ్చిపోతూ ఉండేవారు. దర్శకుడు వీరేంద్ర దేశాయ్ ముఖేశ్ ను చూసి 1941లో నిర్దోష్ అనే సినిమాలో హీరోగా పరిచయం చేశాడు. ముకేష్ సరసన నళిని జయవంత్ హీరోయిన్ గా నటించింది. ఆ సినిమాలో ముకేష్ ఒక గాయకుడి పాత్ర. నీలకంఠ తివారి పాట రాయగా, అశోక్ ఘోష్ స్వరపరచిన 'దిల్ హి బుఝ హువా హెరీ తో ఫసి- యే-బహార్ క్యా' అనే పాటను ముకేష్ తొలిసారి పాడారు. రెండవ సినిమా వి.సి. దేశాయ్ నిర్మించిన 'ఆదాబ్ అర్'లో కూడా నళిని జయవంత్ సరసనే హీరోగా ముకేష్ నటించారు. తర్వాత రామ్ దర్యాని దర్శకత్వంలో వచ్చిన 'దుఃఖ్ సుఖ్' (1942 సినిమాలో హీరోగా సితారాదేవి సరసన నటించారు. ఖేమ్ చంద్ ప్రకాష్ సంగీత దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సితారాదేవితో కలిసి రెండు యుగళ గీతాలు పాడారు. 'అబ్ దేర్ న కర్ సాజన్ ఫూలోం సే జో మిల్నా హై, మేరీ అటరియా పే ఆజావో పరదేశి పంచీ' అనే ఈ రెండు పాటలు పాపులర్ అయ్యాయి. రాజకపూర్తో సాన్నిహిత్యం పెరిగిన తర్వాత 'ఆహ్' సినిమాలో క్యారేజ్ డ్రైవర్ ముఖేష్ ఒక అతిథి పాత్రలో కనిపించారు. తర్వాత ముకేష్ నేపథ్య గాయకుడిగా స్థిరపడాలని నిర్ణయించుకొని ఆ దిశగా అడుగులు వేశారు. గాయక నటుడు కె.ఎల్. సైగలు ముకేష్ వీరాభిమాని. నేపథ్య గాయకుడుగా పరిచయమైన తొలిరోజుల్లో సైగల్ పంథాను ముకేష్ అనుకరించే ప్రయత్నం చేసేవారు. నిజానికి సైగల్ ముఖేష్ పాడిన 'దిల్ జల్తా హై' పాటను విని ఆ కొత్త గళాన్ని హిందీ చిత్రసీమకు దొరికిన ఆణిముత్యంగా శ్లాఘించారు. దిలీప్ కుమార్, మహమ్మద్ రఫీని నేపథ్య గాయకుడుగా ఇష్టపడితే, ముకేష్ రాజపూర్ కు గాయకుడయ్యారు. తోటి గాయకుల గళాలతో పోలిస్తే ముకేష్ గొంతుక ప్రత్యేకంగా వుంటుంది. ఆ ప్రత్యేకత అభిమానుల్ని ఆకట్టుకుని మైమరపించే సమ్మోహన అస్త్రంగా మారింది. నేపథ్య గాయకుడిగా శంకర్ జైకిషన్ సంగీత దర్శకత్వంలో ముకేష్ 133 పాటలు పాడితే, కళ్యాన్ జీ ఆనంద్ జీ ఆధ్వర్యంలో 99 పాటలు పాడారు. ముకేష్ గెలుచుకున్న నాలుగు ఫిలింఫేర్ బహుమతుల్లో మూడు సినిమాలకు శంకర్ జైకిషనే సంగీత దర్శకులు కావడం విశేషం. అవి 'సబ్ కుచ్ సీఖా హమ్ ' (అనారి - రాజకపూర్), 'సబ్ సే బడా నాదాన్ వహీ హై' (పెహచాన్ ఎమనోజ్ కుమార్), 'జై బోలో బేయిమాన్ కి' (బేయిమాన్- మనోజ్ కుమార్), 'కభీ కభీ మేరె దిల్ మే ఖయాల్ ఆతా హై' (కభీ కభీ ఎ అమితాబ్ బచన్) పాటలు. 1974లో సలీల్ చౌదరి సంగీతం సమకూర్చిన 'రజనీగంధ' సినిమాలో ముకేష్ పాడిన 'కహి బార్ యూ హి దేఖా హై' పాటకు జాతీయ బహుమతి లభించింది. ముకేష్ మొత్తం మీద 1300 పాటలు పాడారు. ఒక నాటి మేటి క్రికెటర్లు భగవత్ సుబ్రహ్మణ్య (బి.ఎస్) చంద్రశేఖర్, సునీల్ మనోహర్ గవాస్కర్, సయ్యద్ కిర్మాణి, గుండప్ప విశ్వనాథకు ముఖేష్ పాటలంటే ఎంతో ఇష్టం. డ్రెస్సింగ్ రూమ్ లో స్ఫూర్తి పొందాలని వాళ్లు ముఖేష్ పాటలు లో గొంతుకలలో హమ్ చేసేవారు. అమెరికా పర్యటనలో వుండగా ముకేష్ కు గుండెనొప్పి వచ్చింది. డెట్రాయిట్ (మిచిగన్ రాష్ట్రం)లోని హెరిటల్ రూమ్ లో ముకే ష్ తన 53వ (27 ఆగష్టు 1976) ఏట అసువులు బాశారు. "ముకేష్ భయ్యాకు వచ్చిన మంచి పాటలు నాకు రాలేదు. ఆయన యెంత అదృష్టవంతుడో" అని కిషోర్ కుమార్ ఓ సందర్భంలో అన్నాడట. ముకేష్ అంటే రాజ్ కపూర్, రాజ్ కపూర్ అంటే ముకేష్ గా సాగింది వాళ్లిద్దరి అనుబంధం. అందుకే ముకేష్ మరణంతో, రాజకపూర్... 'నా గొంతు మూగవోయింది. నా ఆరో ప్రాణం గంగలో కలిసింది' అంటూ రోదించారు.

# తెలంగాణ వైతాళికుడు దాశరథి

తెలంగాణలో జన్మించిన గొప్ప వైతాళికులలో, మహాకవి దాశరథి అగ్ర శ్రేణికి చెందిన వారు. హైదరాబాద్ సంస్థాన విముక్తి మహోద్యమంలో దూకి, నిజాం నవాబు అలీఖాన్ ను ఎదిరించి, తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి, లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి. దాశరథిగా సుపరిచితులు అయిన దాశరథి కృష్ణమాచారి 1925 జూలై 22 నాడు, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా, చినగూడూరు గ్రామంలో శ్రీమతి వేంకటమ్మ, శ్రీమాన్ వేంకటాచార్యులకు జన్మించారు. దాశరథి రంగాచారి దాశరథి ఆయన తమ్ముడు. చినగూడూరులో నాల్గవ తరగతినీ, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్ లో మెట్రిక్యులేషన్ నూ పూర్తి చేశారు. ఖమ్మంలో చదువు కుంటున్నప్పుడే మీర్జాగాలిబ్ శృంగారాత్మక సాహిత్యాన్ని, ఇక్బాల్ విప్లవ గీతాలను అధ్యయనం చేశారు. మరోవైపు ఉపనిషత్తుల సారాన్ని ఎదనిండా నింపు కున్నారు దాశరథి. "నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళమ్మున అగ్గి పెట్టెదను" అంటూ విప్లవ చైతన్య మూర్తియై ప్రజ్వరిల్లినారు. ప్రజల బాధలకు, కారణ భూతులైన భూస్వాముల ఆటకట్టించాలనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసిపోయారు. కార్యకర్తగా, కావ్యకర్తగా ఉద్యమించారు. కోయగూడేలలో తిరిగి వాళ్లను సమైక్య పరచారు. లంబాడీలను, హరిజనులను, రైతులను, కూలీలను, వర్తకులను మేల్కొలిపి, వాళ్లను స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా చేశారు. పుంఖానుపుంఖంగా కవితలు రచించి, పీడిత ప్రజల, భావాలకు ప్రతినిధిగా తన కలాన్ని ఝుళిపించారు. తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణ కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో పాల్గొని, కావ్యగానం చేసేవారు దాశరథి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సభ 1944 లో ఓరుగల్లు కోటలో ఏర్పాటైంది. రజాకార్లు సభపై వేసిన పచ్చని పందిళ్లను తగులబెట్టారు. అప్పుడు దాశరథి నిర్భయంగా- " జ్వాలలో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపి తీరుతాం " అంటూ గళం విప్పి "ఓ పరాధీన మానవా! ఓపరాని దాస్యము విదల్చ లేని శాంతమ్ము మాని, తలుపులను ముష్టి బంధాన కలచివైచి, చొచ్చుకొని పొమ్ము స్వాతంత్ర్య సురపురమ్ము" అంటూ ప్రబోధించారు. సభాధ్యక్షులైన సురవరం ప్రతాపరెడ్డి వెంటనే లేచి 'సింహగర్జన చేశావు నాయనా' అంటూ దాశరథిని మెచ్చుకొన్నారు. దేవులపల్లి రామానుజరావు దాశరథి మెడలో పుష్పహారం వేసి కౌగలించు కొన్నారు. తరువాత 'మంచిర్యాల'లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా కవి సమ్మేళనానికి, దాశరథి అధ్యక్షత వహించి ప్రజలను ప్రబోధించారు. 1945-46 ప్రాంతంలో దాశరథికి కమ్యూనిస్ట్ లతో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అప్పుడు దాశరథి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడానికీ, మహోద్యమాన్ని సాగిస్తున్న ' స్టేట్ కాంగ్రెసు' లో చేరినారు. స్వామీ రామానందతీర్థ నాయకత్వంలో, జమలాపురం కేశవరావు, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలగు వారితో కలసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. "ఇదేమాట ఇదేమాట పదేపదే అనేస్తాను" అంటూ, "నిజాం రాజు జన్మజన్మల బూజు" అంటూ, ఉద్యమ కవితావేశ మూర్తియై, దాశరథి సత్యాగ్రహానికి తలపడ్డారు. అప్పటి దాకా పొంచి ఉన్న పోలీసులు 'గార్ల ' గ్రామంలో, దాశరథిని అరెస్టు చేసి, నిజాం ప్రభుత్వం దాశరథికి 16 నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. కొన్ని నెలలు వరంగల్ జైల్లో ఉంచి, తరువాత దాశరథిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు పంపింది. నిజామాబాద్ జైల్లో దాశరథి ముఖం కడుక్కునే బొగ్గుతో జైలు గోడ మీద - "ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్ను బోలిన రాజుకు మాకెన్నడేని తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు నాతెలంగాణ కోటి రత్నాల వీణ " అని రాస్తే జైలు అధికారులు తుడిచి వేయించారు. అపుడు అదే జైల్లో ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామి, మళ్లీ మళ్లీ గోడ మీద రాసేవారు. జైల్లో దాశరథి స్వామి రామానంద తీర్థను దర్శించు కొన్నారు. స్వామీజీ దాశరథి సాహసాన్ని ప్రశంసించినారు. "నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" - "నా తెలంగాణ కోటి అందాల జాణ" - "నా తెలంగాణ సీమ సౌందర్య సీమ"- "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అంటూ తెలంగాణ తల్లిని వేనోళ్లా ప్రశంసించిన తెలంగాణ ముద్దు బిడ్డ దాశరథి. "తెలంగాణలోని కోటి ధీరుల గళధ్వనినె గాక ఇలా గోళ మందుండెడి ఎల్లరి శబ్దాన్ని నేను నా పేరు ప్రజాకోటి నా ఊరు ప్రజావాటి" అని చాట గలగిన ప్రపంచ ప్రజాకవి దాశరథి. "అగ్నిధార" మొదలు ' నేత్రపర్వం ' దాకా ముప్పైకి పైగా, గ్రంథాలు రచించారు దాశరథి. 200 కు పైగా చలన చిత్రగీతాలు రాశారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యనిర్వాహణ అధ్యక్షుడు కోరే రాము.

–మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఎంపిక.

–మాజీ ఎమ్మెల్యే పెద్దికి ప్రత్యేక కృతజ్ఞతలు.



ఖానాపురం జులై 21( వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా కోరే రామును నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఎకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన యూత్ కార్యనిర్వాహన అధ్యక్షుడు మాట్లాడుతూ నన్ను మండల యూత్ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నా నియామకానికి సహకరించిన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, తక్కలపల్లి బాబురావు, బుస అశోక్ యాదవ్, బందారపు శ్రీనివాస్ గౌడ్, జెర్రిపోతుల వెంకటేశ్వర్లులతోపాటు మండల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి





నారాయణపేట టౌన్ జులై 21 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వసతిగృహాలను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సోమవారం ముఖ్య అతిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు దేవాలయ నిర్వాహకులు, పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణార్థం దేవాలయ ఆవరణలో హెూమాన్ని చేపట్టారు. దాతల సహకారంతో నిర్మించిన వసతిగృహాలను దేవాలయ నిర్వాహకులు, దాతలతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, దాతలు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోడ్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్, మన్నె గోపాల్, ప్రవీణ్, విజయ్, రాజు, దాతలు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణం. జీవో 49 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన





కాసిపేట జులై 21 ( వుదయం విలేకరి) జీఓ 49 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ, ఆదివాసీ అనుబంధ సంఘాలు సోమవారం బంద్ కు పిలుపునివ్వగా, మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో బంద్ సంపూర్ణంగా కొనసాగింది . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ కారిడార్ పేరిట తీసుకువచ్చిన జీఓ.49ను. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొండాపూర్ యాప వద్ద రోడ్డుపై బటాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మండలంలోనీ మేజర్ గ్రామపంచాయతీ అయిన దేవాపూర్ కొండాపూర్ యాప లో, వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ చేపట్టారు. ఆదివాసీల విజ్ఞప్తి మేరకు వ్యాపారాలు బంద్ ను కొనసాగించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 1/70, పేసా, ఆదివాసి చట్టాలను, ఆదివాసీల అస్తిత్వాన్ని, ఆదివాసీల మనుగడను ఆదివాసిల హక్కులను జీవోలను ఉల్లంఘిస్తూ ఏటువంటి గ్రామసభ తీర్మానాలు లేకుండానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్రం భీం కన్జర్వేషన్ కారిడార్ పేరిట తీసుకువచ్చిన జీఓ 49 ను వెంటనే రద్దు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు లేని యెడల తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తమ్ము దేనికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆడ జంగు తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెంద్రం హన్మంతు తుడుందెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు, కనక రాజు తుడుందెబ్బ జిల్లా ప్రదాన కార్యదర్శి , మడావి వెంకటేష్ ఆదివాసి సేన కాసిపేట మండల అధ్యక్షుడు పెంద్రం శంకర్ ఆదివ్వాసి సేన వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల బాపు నాయకపోడు సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సంద్ర. భూమయ్య తుడుం దెబ్బ అధ్యక్షుడు కొడప అనంతరావు రాయి సెంటర్ ఉపమేడి మహిళా అధ్యక్షురాలు సేడ్మకి. రాధ మడావి బిర్షవ్ రాయి సిడం రాము వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, జులై 21(వుదయం ప్రతినిధి): గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తు క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బంధనపల్లి,గన్నారం, రాయపర్తి,దుబ్బ తండా గ్రామాల లోని యువతకు 12 క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి,ఐత రాంచందర్, పరుపాటి రవీందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, లేతాకుల మహేందర్ రెడ్డి, ఎండీ యూసఫ్,కుందూరు యాదగిరి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, రాజు, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, రవి, ఉబ్బని మధు, బల్లెం యాదగిరి, జంపి, రాకేష్, ప్రవీణ్,భూక్య దీప్లా నాయక్, కుక్కల భాస్కర్,దేదావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేట పద్మశాలి నూతన కార్యవర్గం ఎంపిక




నారాయణపేట టౌన్ జూలై 21 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా క్యాతన్ రఘునాథ్, ఉపాధ్యక్షులుగా తాటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి క్యాతన్ తిలక్ బాబు, కోశాధికారి కర్లీ నర్సిములు, గౌరవ అధ్యక్షులు మీటికల్ రాములు, పగడాకుల వెంకట్రాముడు, ప్రచార కార్యదర్శి కడదాస్ ప్రవీణ్ఉపాధ్యక్షులు సాంబార్ శ్రీనివాస్, కేంచే గోపాల్ లను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. పద్మశాలి అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు క్యాథన్ రఘునాథ్ తెలిపారు.

## ఓదెలలో భారీగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



పెద్దపల్లి జిల్లా, జూలై 21 (వుదయం ప్రతినిధి): పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సోమవారం ఓదెల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం ఓదెల మండల కేంద్రంలో 2.10 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించబోయే వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైంది. అనంతరం ఉదయం 11 గంటలకు ఓదెలలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఓదెల మండలంలోని పెద్ద కోమీరే, భీమరపల్లె, జీలకుంట, మడక, నాంసానిపల్లి, లంబాడితండ, అబ్బిడిపల్లి గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. సాయంత్రం 4:30 గంటలకు పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వేయడం ద్వారా గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవో రద్దు చేసే వరకు ఆందోళన



జన్నారం, జూలై 21(వుదయం విలేకరి) ఆదివాసుల అస్తిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చే జీవో నెంబర్ 49 రద్దు చేసే వరకు ఆందోళన నిర్వహిస్తామని ఆదివాసి సంఘం మంచిర్యాల జిల్లా నాయకులు నానేశ్వర్, యశ్వంత్, కాళీ అన్నారు.సోమవారం రోజున ఉమ్మడి జిల్లా బందులో భాగంగా జన్నారంలో వారు దుకాణాలను బంద్ చేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసుల ఉనికిని, అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసే విధంగా జీవో ఉందన్నారు.ఉమ్మడి జిల్లాకు నష్టం చేకూర్చే జీవోను రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసి జిల్లా, మండలం సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు సరిగ్గా జరగలేదు : జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్




జన్నారం, జూలై 21(వుదయం విలేకరి) ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు సరిగ్గా జరగలేదని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్ అన్నారు.సోమవారం జన్నారంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండే పాఠశాలల్లో ఎక్కువ మంది ఉపాధ్యాయులను యమించారన్నారు.దీనివల్ల మిగిలిన పాఠశాలల్లో విద్యాభ్యాసం సరిగ్గా జరిగే అవకాశం ఉండకపోవచ్చని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు ఎక్కువగా ఉండే పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సర్దుబాటు ప్రక్రియను తప్పుదోవ పట్టించిన జిల్లా విద్యాధికారిపై విచారణ జరిపి వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యనిర్వాహణ అధ్యక్షుడు కోరే రాము.

–మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఎంపిక.

–మాజీ ఎమ్మెల్యే పెద్దికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఖానాపురం జులై 21 (వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా కోరే రామును నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఎకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన యూత్ కార్యనిర్వాహన అధ్యక్షుడు మాట్లాడుతూ నన్ను మండల యూత్ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నా నియామకానికి సహకరించిన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, తక్కలపల్లి బాబురావు, బుస అశోక్ యాదవ్, బందారపు శ్రీనివాస్ గౌడ్, జెర్రిపోతుల వెంకటేశ్వర్లులతోపాటు మండల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి మంగళవారిపేట పరిధిలో గులాబీ జెండా ఎగురవేస్తాం.

–సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్.





ఖానాపురం జులై 21 (వుదయం ప్రతినిధి): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మంగళవారిపేట ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని మంగళ వారిపేట పరిధి ఉమ్మడి గ్రామాల ఇన్చార్జి సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ ఆయా గ్రామాల నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మంగళవారపేట పరిధిలోని గ్రామాల ముఖ్య నాయకుల కార్యకర్తలతో కలిసి గ్రామ పార్టీ అధ్యక్షుడు పై%శీ%డ్ల యాదగిరి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోతు పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలనతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని అదే ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి గులాబీ జెండాను ఆయా గ్రామాలలో ఎగరవేయడానికి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయకులకు కార్యకర్తలకు సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ తెలిపారు. అలాగే వచ్చేసానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయా గ్రామాలలోని గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు నాయకులకు కార్యకర్తలు వివరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకోనె విధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలనివాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు వేల్పుల లింగయ్య, మేకల కుమారస్వామి, ఎస్కే మౌలానా, మండల ఉపాధ్యక్షుడు జలగం బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్, వీరన్న, బిక్షపతి, బద్రు, నాయకులు గూగుల్ గుగులోతు బాలునాయక్, భూక్య వెంకన్న, లావుడియా రమేష్, బాదావత్ బాలకిషన్, గూగులోతు సుమన్, గూగులోతు అశోక్, దెబ్బేట ఉపేందర్, లింగ్యానాయక్, గొంది నరసయ్య, నాగేశ్వర్ రావు, వెంకన్న, రాములు, కమలాకర్, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రహారీ క్లబ్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి



కాసిపేట జులై 21 ( వుదయం విలేకరి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలలా పేరుకుపోయిన డ్రగ్ మాఫియాను కూకటివేలతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సభ్యులుగా చేరుస్తూ ప్రహరీ క్లబ్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జూలై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు ఆదేశించడం జరిగింది అని ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జే బి యం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబు వినతి పత్రం అందజేశారు .యువతలో, ముఖ్యంగా కళాశాల విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగ ప్రమాదాన్ని నియంత్రించడానికి ఏర్పాటు చేయబడ్డ ప్రహరీ క్లబ్ ను ప్రభుత్వ కళాశాలలోని ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్ట లక్ష్యం వైపు దృష్టి సారించాలని పొగాకు, మాదకద్రవ్యాలు, మద్యం ఏ విధమైన మాదకద్రవ్య దుర్వినియోగం నుండి యువత శ్రేయస్సును రక్షించడంలో చాతుర్యాన్ని కలిగినా మహర్దశ కార్యక్రమనీ ఏర్పాటు చేయాలని అందరినీ భగ్యస్యములను చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు

## పేద ప్రజలకు సేవ చేయడమే ఎస్ఆర్ఆర్ లక్ష్యం

– ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



రాయపర్తి జులై 21. (వుదయం ప్రతినిధి): పేద ప్రజలకు సేవ చేయడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యంని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని బంధన పల్లి గ్రామానికి చెందిన చిమ్మ ఎల్లమ్మ, ఎలుకపల్లి లచ్చమ్మ,చిర్ర నరేష్, మంద గోలమ్మ,ఎలుకపల్లి కొమురమ్మ, దుబ్బ తండా గ్రామానికి చెందిన డాంగి జమ్మూ,దేదావత్ వసంత, డా%శీ%గి రాజేశ్వరి,దేదావత్ పర్యా కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, ఐత రామ్ చందర్, పరుపాటి రవీందర్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, తక్కేళ్లపల్లి రవీందర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,కుందూరు యాదగిరి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,చందు రాము,పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, రాజు ఉబ్బని సింహాద్రి జీవన్ యాదగిరి జంపి రాకేష్ ప్రవీణ్ దీప్లా నాయక్ వెంకన్న రమేష్ జగన్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలి

**-ఏఐపికెఎంఎస్ డిమాండ్**



నారాయణపేట టౌన్ జూలై 21 (ఉదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము ద్వారా వ్యవసాయ కూలీలందరికీ 12000 వేల రూపాయలను వెంటనే ప్రభుత్వం అందించాలని ఏఐపికేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం, కార్యదర్శి ప్రశాంత్ లు డిమాండ్ చేశారు.అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం మద్దూరు మండల కేంద్రం శారద హైస్కూల్లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐపీకె ఎం ఎస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సలీమ్,జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కు ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వ్యవసాయ కూలీలకు సమగ్రంగా కనీస వేతనాలు చట్టం చేయాలని, అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులో పెన్షన్లు కూలీలురైతులు, ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 రూపాయలను ఇస్తామని హామీ ఇచ్చారని అధికారాన్ని చేపట్టి ఏడాదిన్నర పూర్తయిన తరుణంలో ఒకవైపు సంబరాలను జరుపుకుంటున్న ప్రభుత్వం వ్యవసాయ కూలీలను విస్మరించిందన్నారు. మార్చిలో జరిగిన ప్రజా పాలనలో అర్హులు నుండి దరఖాస్తు చేసుకున్న విచారణ అర్హతను గుర్తించకుండా, ఉపాధి హామీ కార్డు ఉండి పనిచేసిన వారికి లింకు చేయడంతో భూమిలేని వలస కార్మికులు పొట్ట చేత పట్టుకొని ఇల్లు వదిలిన వ్యవసాయ కూలీలకు అన్యాయం జరిగిందన్నారు. సమగ్ర వ్యవసాయ పనుల్లో వ్యవసాయ కూలీలుభూమి కలిగిన మూడు ఎకరాల లోపు ఉన్న వ్యవసాయ కూలీలు ఏడాది పొడుగునా వ్యవసాయ కూలీలు గానే బ్రతుకుతున్నారన్నారు.వీరందరూ పథకాన్ని పొందలేక తీవ్ర అప్పులపాలు అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు ఎకరాల లోపు భూమి కలిగిన వ్యవసాయ కూలీలందరికీ గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12,000 రూపాయలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరొక హామీలో పెన్షన్లను రెట్టింపు చేసి ఇస్తామన్న హామీ నిలబెట్టుకో లేదన్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల నుండి లబ్ధిదారులను ఎంపిక చేయడం వల్ల పలు పథకాల్లో అర్హులను గుర్తించడం లేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయని పక్షంలో ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు ఒకటి నుండి గ్రామాల్లో ప్రచారం, 10 నుండి మండల కేంద్రాల్లో ధర్నాలు, సెప్టెంబర్ 5 నుండి జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, సెప్టెంబర్ 10 చలో హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులందరినీ సంఘటిత పరిచేందుకై గ్రామ మండల జిల్లా స్థాయిలో సంస్థాగత సభలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ఉన్న ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు అర్హత ఉన్న వారికి అందించాలని డిమాండ్ చేశారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభమైన దశలో భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ నష్టపరిహారం పెంచాలని పలు మండలాల్లో జిల్లా కేంద్రాల్లో ఆందోళన చేస్తున్న రైతుల ఆందోళనకు మద్దతు తెలుపుతున్నామన్నారు. నిర్వాసితుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప, జి వెంకట్, రాములు, హాజీ మలంగ్,జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి నరసింహులు,వెంకటేష్, నర్సిములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శోభయమానంగా కావడి యాత్ర



కాసిపేట జులై 21 (ఉదయం విలేకరి) సోమవారం దేవాపూర్ నుండి బుగ్గ రాజరాజేశ్వరి ఆలయం వరకు శోభయమానంగా కావడి యాత్ర కొనసాగింది కాషాయవస్త్రం ధరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కొండల నుంచి జాలు వారుతున్న జలధార నుంచి పవిత్ర గంగా జలాన్ని చిన్నచిన్న కుండలో డబ్బాల్లో పట్టుకొని.. కావడి మోశారు . తెల్లవారుజామునే దేవాపూర్ నుండి పాదయాత్రగా బుగ్గ రాజరాజేశ్వరి ఆలయం వరకు. హరహర మహాదేవ శంభోశంకర నామస్మరణతో కావడి యాత్ర ముందుకు సాగింది. కిలోమీటర్ల మేర నడిచి ఆ గంగాజలంతో పరమశివుడికి అభిషేకం చేశారు. పరమశివుడు లింగానికి పవిత్ర గంగాజలంతో అభిషేకం చేసి యాత్రను ముగించారు. వయసుభేదం లేకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో కావడి యాత్రలో పాల్గొన్నారు. పవిత్ర గంగాజలంతో పరమశివుడికి అభిషేకం చేస్తే స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని భావిస్తారు. కావడి చేతబట్టిన దగ్గర నుంచి కింద పెట్టకుండా యాత్ర మొత్తం పూర్తి చేశారు. ప్రతి ఒక్కరూ పాదరక్షలు లేకుండా కాషాయ వస్త్రాలు ధరించి కావడి యాత్రలో పాల్గొన్నారు శ్రావణమాసంలో ఈ కావడి యాత్ర చేస్తే పరమశివుని అనుగ్రహం కలుగుతుందని భక్తులు నమ్ముతారు

# లయన్స్ క్లబ్ సేవలను ముందుకు తీసుకెళ్లాలి



కల్వకుర్తి జూలై 21 (ఉ దయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ కల్వకుర్తి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా మాజీ గవర్నర్లు జూలూరు రమేష్ బాబు, జూలూరు రఘు లు కోరారు. సోమవారం పట్టణంలోని లయన్స్ భవనంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను చర్చించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని రమేష్ బాబు, రఘు లు కోరారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా చిగుళ్ల పల్లి శ్రీధర్, కార్యదర్శిగా కల్మిచెర్ల గోపాల్,కోశాధికారిగా మిరియాల శ్రీనివాస్ రెడ్డి ని ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యుడు బచ్చు రామకృష్ణ, క్లబ్ కోశాధికారి గోవిందు శ్రీనివాస్ క్లబ్ సభ్యులు పాపిశెట్టి శ్రీనివాస్, సతీష్ గుప్తా, దుగ్గి వెంకటేష్, గుబ్బ కిషన్, మయూరి వేణు, జూలూరు సత్యం, రవి గౌడ్, గణేష్, జూలూరు ప్రకాష్, అప్పాయిపల్లి శ్రీనివాస్, సాత వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, గోవింద్ కృష్ణయ్య, శివా జగదీశ్వర్, పస్పుల రాఘవేందర్ ,బుచ్చయ్య, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేద్దాం.

**-ముఖ్యమంత్రి ని విమర్శించే స్థాయి ధర్మారెడ్డి కి లేదు.**

**-నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్.**



పరకాల జులై 21 (ఉదయం ప్రతినిధి) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు.. సోమవారం నడికూడ మండలం నర్సాక్కపల్లి గ్రామం లో మండల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టి కృషితోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుసాధించే విధంగా కార్యాచరణ ఉండాలని ఆయన అన్నారు.ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలపరచాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మరెడ్డి కి లేదూ అని మండిపడ్డారు,గత పాలకులు అభివృద్ధిని గాలికి వదిలేయడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయారని వాపోయారు,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు దశలవారీగా గ్రామాలకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు.పరకాల నియోజవర్గంలో 150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయనన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు,మహిళలుకు,విద్య, వైద్యం కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నరన్నారు,బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఇచ్చిన మాటను తప్పకుండా అమలు చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు, కెసిఆర్ చేసిన పాపాలను గత ఎన్నికల్లో ప్రజలు బాగా బుద్ధి చెప్పారని స్థానిక ఎన్నికలలో ప్రజలు మళ్ళీ వారికి అదే తీర్పిస్తారని, గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే గారికి దిష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు నడుకుడా మండలంలో కావలసిన సదుపాయాలు ఎమ్మెల్యే గారి దృష్టిలో ఉందని త్వరలోనే వాటిని శంకుస్థాపనలు కూడా చేసుకోవడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గ్రామ గ్రామాన గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శి డా.మలహాల్ రావు,పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్న, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి,పెద్దబోయిన రవీందర్ యాదవ్,పాడి ప్రతాప్ రెడ్డి,గోల్కొండ సాధానందం,మండల బీసీ సెల్ అధ్యక్షులు మోహన్ రావు,నార్లపూర్ గ్రామా కమిటీ అధ్యక్షులు రాజయ్య,పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు బళ్ళు రమేష్,రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గడి గురుజు ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు.

**-అనుమాతల నిర్మాణం కోసం కృషి చేసిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూలై 21 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషి వల్లనే కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలకు అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కోరుట్ల మున్సిపల్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపారు ఇందులో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ గడి గురించి ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కయ్యుమ్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏఆర్ అక్బర్ లు మాట్లాడుతూ కోరుట్ల గడి గురుజు ప్రాంతంలో 300 ఫిట్ల లోపు నూతన కట్టడాలకు ప్రభుత్వ అనుమతి ఇవ్వకపోవడంతో కోరుట్ల గడ్డి గురుజు ప్రజలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు గడి గురుజు ప్రాంత ప్రజల కోరిక మేరకు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులను కలిసి ఇట్టి విషయం వివరించారు సానుకూలంగా స్పందించిన మంత్రి ఆర్కిటెక్చర్ విభాగం అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి ఆ ప్రాంతంలో మెమో 8/2153/2013 ప్రకారం గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఇతర కార్యకలాపాలు అనుమతులు జారీ చేయవద్దని మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు మిగిలిన ప్రాంతాల్లో అనగా 15 ఫీట్ల పరిధి దాటి తరువాత ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు జారీ చేయాలని వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లకు జయేశ్ రంజన్ ఆర్డినెన్స్ జారీ చేశారు ఇట్టి విషయమై కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరిక మేరకు 15 పిట్ల పరిధి దాటి ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులు అనుమతులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సౌకర్యార్థం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విషయాన్ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులకు విన్నవించి ప్రజల సౌకర్యార్థం ఇంటి నిర్మాణాల కోసం జువ్వాడి నర్సింగరావు కృషి చేస్తే అది మేమే చేశామని స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేతలు వాట్సాప్ గ్రూపులో ఫేస్బుక్లో ట్విట్టర్లలో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి తప్ప ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని తానే చేశానని చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఓడిపోయిన ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడి గురుజు ప్రాంతంలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జువ్వాడి నర్సింగరావు కృషి వలన గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్లు దాటిన తర్వాత ఇంటి నిర్మాణాలకు ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని తెలిపారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బోనమెత్తిన పటాన్చెరు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఫలహారం బండి ఊరేగింపు.

- గల్లి గల్లి లో బోనాల పండుగ వాతావరణం.
- భారీ సంఖ్యలో కళారూపాలు.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.
- బోనం సమర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కుటుంబ సభ్యులు.
- అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ జూలై 21 (ఉ దయం ప్రతినిధి) పటాన్చెరులో ఆషాడమాసం బోనాల సంబురాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని ప్రతి అమ్మవారి ఆలయం భక్తులతో కిటికీటలాడింది. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయం నుండి భారీ ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కళాకారులు, పోతురాజులు, శివ సత్తుల పూనకాలతో ప్రజలందరూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కొద్దిసేపు నృత్యం చేసి అందరిని ఉత్సాహపరిచారు. ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా పటాన్చెరువు పట్టణంలోని వివిధ కాలనీలో గల అమ్మవారి దేవాలయాలను ఎమ్మెల్యే జిఎంఆర్ దర్శించుకున్నారు. బోనం సమర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కుటుంబ సభ్యులు బోనాల పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, వారి కుటుంబ సభ్యులు ఏడుగుల్ల పోచమ్మ దేవాలయంలో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, జిఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ ఆర్థిక సంఘ ఆధ్వర్యంలో వన భోజనాలు.





కోరుట్ల జూలై 21 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల బ్రాహ్మణ ఆర్థిక సంఘ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆశాఢ మాస సందర్భంగా వన భోజనాలు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిభా పురస్కారాలలో భాగంగా పదవ ఇంటర్ మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన పాలెపు కార్తికేయ సహస్ర సలక్షణ సౌఖ్య సుశాంత్ శ్రీవర్షిణి శ్రీనిధి హాసిని శ్రీనుత లకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు అదే విదంగా ఇటీవల ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన చిలుక మర్రి శ్రీనివాస్ ఆచార్యులను సన్మానించారు ఈసందర్భంగా ఆర్థిక సంఘ అధ్యక్షులు పాలెపు రామకృష్ణ శర్మ మాట్లాడుతూ సంఘ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఇక ముందు కూడా విద్యార్థుల ప్రతిభను చాటే కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు ఈకార్యక్రమంలో సంఘ చైర్మన్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ ఆచార్య ప్రధాన కార్యదర్శి నితిన్ కుమార్ కోశాధికారి స్వరాజ్ కిషన్ శర్మ రమేష్ శర్మ అరుణ్ శర్మ ఫణింద్ర శర్మ మహిళా సంఘ సభ్యులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు



వెల్దండ జూలై 21 ర(వు దయం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గోసుల రాములు భార్య రాజమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది సోమవారం వారి నివాసంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ షాద్నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ లు పాల్గొని ఆమె చిత్రపోవడానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాకూబ్ తమ్ముడు కొడుకు ఆసిఫ్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరిమర్శించి మనో ధైర్యం కల్పించారు నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రం చెందిన రిటైర్డ్ టీచర్ గోసుల రాములు భార్య అనారోగ్యంతో మృతి చెందారు ఈరోజు దశదినకర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అంజయ్య యాదవ్ అనంతరం బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాకోబు సోదరుని కుమారుడు ఆసిఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి మాజీ ఎంపీటీసీలు నిరంజన్ హనుమంతు నాయక్ లచ్చిరాం నాయక్, మాజీ వార్డ్ మెంబర్ జంగిలి ప్రసాద్ యువ నాయకులు పోలే అశోక్ జంగిలి ఆనంద్ దశరథ్, జంగిలి ప్రవీణ్ ,గణేష్, పిల్లి శ్రీను ముదిరాజ్ హనుమంతు నాయక్ గంగాధర్ ,బాలకృష్ణ అన్వర్ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



పరకాల జులై 21 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణం కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు మల్లికార్జున్ కర్గే ఆయన పార్టీ కి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ఎనలేని సేవలు అందిస్తూ. ప్రజాసేవకు అంకితమై ఇందిరా గాంధీ కుటుంబంలో కుటుంబ సభ్యుడిగా పేరుగాంచిన మహానేత మల్లికార్జున కి ఇప్పుడు దేశంలో నరేంద్ర మోడీ పాలలను దేశ ప్రజల కోసం పార్లమెంటులో గలమెత్తి దేశ ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందాలని ప్రత్యేకంగా రాహుల్ గాంధీ కి తోడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్న నాయకుడు మల్లికర్జున్ కర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని కొయ్యాడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ పసుల రమేష్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు వైస్ ప్రెసిడెంట్ ఒంటేరు శ్రవణ్ కుమార్ గూడెల్లి సదన్ కుమార్ చెరుపల్లి మొగిలి సుదమల్ల కిషోర్ గుట్ట రమేష్ గడ్డం శివ సదానందం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా అనాధ ఆశ్రమంలో అన్నదానం




మధిర జూలై 21 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఖమ్మంపాడు గ్రామ వాస్తవ్యులు మూర కొండ రామాంజయ, అనుషల కుమారుడు జైసాయి పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మధిర పట్టణంలోని దోర్నాల రామకృష్ణ నిర్వహిస్తున్న ఆర్కె ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని అనాధలకు అభాగ్యులకు అన్నదన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జై సాయికు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. మధిర సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేసస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేసేలా స్ఫూర్తి నివ్వడం గొప్ప విషయమని మధిర సేవాసమితి ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు ఉపయోగపడాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు, పెళ్లిరోజులు కార్యక్రమాలకు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు వల్లపోతు ప్రసాదావు,వందనపుశ్రీనివాసరావు,దాచేపల్లి రాము, సామినేని రామనాథం, గాలి ప్రసాద్,జల్లా రాధాకృష్ణమూర్తి, నేరేళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ లయన్స్ క్లబ్ వాటర్ ప్లాంట్.

**-వాటర్ ప్లాంట్ తెరుచుకునేది ఎప్పుడో.**

**-సామాన్యుల ఇబ్బందులు తొలిగేదెప్పుడో.**




కోరుట్ల జూలై 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గాంధీ విగ్రహం ముత్యాల వాడ వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ (ప్యూరిఫైడ్ నీటి సరఫరా కేంద్రం) ఏర్పాటు చేశారు అట్టి వాటర్ ప్లాంట్ ద్వారా సామాన్య ప్రజలు చాలావరకు అక్కడకు వెళ్లి ప్యూరిఫైడ్ నీటిని తీసుకెళ్లేవారు అక్కడ ఒక కాయిన్ బాక్స్ ను ఏర్పాటు చేశారు దానివల్ల ఇబ్బందులు పడ్డా కానీ సామాన్య ప్రజలు అక్కడ నుండే నీటిని తీసుకువెళ్లేవారు కానీ గత కొద్ది రోజులుగా అది నడవకపోవడంతో చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయాన్ని లయన్స్ క్లబ్ నేతలను ప్రశ్నించగా కొన్ని టెక్నికల్స్ ప్రాబ్లం వల్ల నడవడం లేదని చెబుతున్నారు కానీ అసలు విషయం ఏంటనేది ఎవరికి అర్థం కావడం లేదు సుమారు నెల రోజులకు పైగా కావస్తున్న ఇప్పటివరకు మరమ్మతులు చేయించకపోవడం చాలా విడ్డూరంగా ఉంది ఆ వాటర్ ప్లాంట్ కొరకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ ద్వారానే అది నడుస్తుందని లయన్స్ క్లబ్ నేతలు చెబుతున్నారు మరి అట్టి కమిటీ సభ్యులు ఏం చేస్తున్నారు ఎందుకు నడిపించడం లేదు వాటర్ ప్లాంట్ ద్వారా లాభాలు లేక నడిపించడం లేదా... మరి మైన ఇతర కారణాలు ఉన్నాయా అని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా లయన్స్ క్లబ్ నేతలు చొరవ తీసుకొని త్వరగా ప్రారంభించాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు

# రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభం



వెల్దండ జూలై 21 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రం నుండి పోతేపల్లి మీదుగా జూపల్లి వరకు నిర్మాణం చేపడుతున్న బిటి రోడ్డు ను సోమవారం పోతేపల్లి మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి బిటి రోడ్డు లేక ఎన్నో దశాబ్దాలుగా ఎన్నో సమస్యలు అనుభవించామని రోడ్డు మంజూరుకు సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారికి , కల్వకుర్తి మార్కెట్ ఛైర్మెన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ కుమార్ గారికి రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, . భీమయ్య, బుచ్చయ్య గౌడ్,%దీ%. ఆంజనేయులు, సత్యనారాయణ , వెంకటయ్య, యాదగిరి, .గణపతి, కుమ్మరి అల్లాజీ, పెద్ద వెంకటయ్య, ఎల్లయ్య, చిన్న జంగయ్య, వగ్గు కృష్ణయ్య, పెరపాకుల వెంకటయ్య, సాయి బాబు మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చే నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ



నారాయణపేట టౌన్ జూలై 21 (వుదయం ప్రతినిధి) నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా వివిధ మండల కేంద్రాలలో నూతన రేషన్ కార్డులను మంగళవారం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగాఉదయం 10:00 గంటలకు ధన్వాడ మండల కేంద్రంలోని ధన్వాడ ఫంక్షన్ హాల్ లో ధన్వాడ,మరికల్ మండలాలకు (ఉమ్మడి ధన్వాడ మండలం) చెందిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 02:00 గంటలకు నారాయణపేటలోని అభినందన్ గార్డెన్లో నారాయణపేట మండలం,నారాయణపేట పట్టణానికి చెందిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4:00 గంటలకు దామరగిద్ద ఎంపీడీఓ కార్యాలయంలో దామరగిద్ద మండలానికి చెందిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. లబ్ధిదారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అందరూ పాల్గొని పై తెలిపిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కోరారు.

# ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



వెల్దండ జూలై 21 (వు దయం ప్రతినిధి) ఏఐసిసి అధ్యక్షులు రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పర్వత రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్ , పుల్లయ్య, ఎర్ర శీను, హమీద్, రషీద్, తిరుపతి రెడ్డి,, భరత్ గౌడ్, వెంకట్ నాయక్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# ఆషాఢ బోనమెత్తిన ఆడబిడ్డలు



అన్నపురెడ్డిపల్లి జూలై 21:( వుదయం ప్రతినిధి) ఆషాఢ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాలతో ఆడబిడ్డలు బోనమెత్తుకొని గ్రామంలో గల దేవతలకు బోనాలు సమర్పించారు. మండల పరిధిలోని రాజపురం గ్రామంలో మేదర్ బజార్ నందు గల ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకొని గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు సాంప్రదాయ నృత్యాలతో మేళతాళాలతో వెళ్ళినారు అనంతరం వీధిలో గల ముత్యాలమ్మ దగ్గర బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జోరిగల లక్ష్మి,నరేష్,వెంకటలక్ష్మి,నవ్య,త్రివేణి,రూప,సంధ్య,నందిని,రేణుక,విజయ తదితరులు పాల్గొన్నారు.

# మన ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శిగా జలగరి అశోక్ నియామకం



అలంపూర్ జూలై 21 (వుదయం ప్రతినిధి) మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో అయిజ పట్టణ కేంద్రానికి చెందిన జలగరి అశోక్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చప్పరి శంకర ముదిరాజు నియామక పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన జలగరి అశోక్ మాట్లాడుతూ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీలో నాకు స్థానం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులకు మిగతా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గ ప్రధాన సమస్యలు బిసి “ఏ” ఈ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయకుండా కార్పొరేషన్ నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గ అభ్యున్నత కోసం, సామాజికంగా ఎదగడం కోసం ముదిరాజ్ సామాజిక వర్గ సమస్యలు పరిష్కారమయ్యే దశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు, మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు, శైలేంద్ర శివయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల వద్ద విషాదం.. కొంపముంచిన సెల్ ఫోన్ డ్రైవింగ్



గద్వాల జూలై 21 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని జూరాల డ్యామ్ వద్ద ఆదివారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో తమపై కారు దూసుకురావడంతో ఒక యువకుడు ప్రాణభయంతో డ్యామ్ లోకి దూకి గల్లంతయ్యాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడగా, ఇద్దరు యువకులు మాత్రం ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. వివరాల్లోకి వెళితే, మానవపాడు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన మహేష్ (21), జానకిరాములు, ఇంకా ఇద్దరు స్నేహితులు కలిసి జూరాల డ్యామ్ సందర్శనకు వచ్చారు. రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో వారు డ్యామ్ బ్రిడ్జిపై నుంచి గద్వాల వైపు వెళ్తుండగా, కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి డ్రైవింగ్ చేస్తున్న కారు అజాగ్రత్తగా, సెల్ఫోన్ చూస్తూ మోటారు సైకిళ్లను ఢీకొట్టేందుకు దూసుకొచ్చింది. ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో మహేష్ డ్యామ్లో పడిపోయి గల్లంతయ్యాడు. జానకిరాములు తీవ్రంగా గాయపడ్డాడు. మిగతా ఇద్దరు యువకులు దూరంగా ఉండడంతో ప్రమాదం నుంచి తప్పించు కున్నారు. గాయపడిన యువకుడిని హుటాహుటి న హైదరాబాద్కు తరలించి వైద్యం అందిస్తున్నారు.

# ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలి.

**-బొజ్జ హేమంత్ ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు మండలం కన్వీనర్.**




పరకాల జులై 21 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశంలో బొజ్జ హేమంత్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను మొత్తం గాలికి వదిలేసిందన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకురాలేదన్నారు అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని అన్ని రకాల కాస్మోటిక్ చార్జీలు ఇచ్చి పెరిగిన బస్సు పాస్ ధరలను తగ్గించాలని విద్యార్థులకు గురుకులాల సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ. ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ ,ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచి ప్రజా సేవకుడిని కోల్పోయాం.

**-ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



కోదాడ చిలుకూరు, జూలై 21(వుదయం) కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన సి పి ఐ పార్టీ సీనియర్ నాయకులు స్వతంత్ర సమరయోధులు కామ్రేడ్ దొడ్డా నారాయణరావు సంతాప సభలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించిన అనంతరం మాట్లాడుతూ జీవితాంతం నిస్వార్థ రాజకీయాలు చేశారని,ప్రజా సేవకై పరితపించి కమ్యూనిస్టు భావాలతోనే కన్ను మూసిన మహా నాయకుడు దొడ్డ నారాయణరావు అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మనకు ఇంకెవరూ ఉండరని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినా సామాన్య వ్యక్తి లా ఆటోలలో నే ప్రయాణించే వారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడెం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,కాంగ్రెస్ నాయకులు సామినేని రమేష్, కోదాడ పట్టణ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ఎస్ వి విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య కళాశాలలో ఉపాధి అవగాహన సదస్సు.



కోరుట్ల జూలై 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పశువైద్య శాస్త్ర కళాశాలలో ఈ నెల 16న ఉపాధి అవగాహన సదస్సు నిర్వహించబడింది ప్రముఖ అంతర్జాతీయ పశు సంబంధిత ఆహార తయారీ సంస్థ బెంటోలి భారత విభాగానికి చెందిన జాతీయ మేనేజర్ సంజీవ్ భరద్వాజ్ తెలుగు రాష్ట్రాల మేనేజర్ లక్ష్మణ్ లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు కళాశాల విద్యార్థులకు ప్రైవేటు రంగంలో వెటర్నరీ పట్టభద్రుల కోసం ఉన్న వివిధ ఉద్యోగ వ్యాపార ఆవిష్కరణల అవకాశాల గురించి విశ్లేషణాత్మకంగా వివరించారు అంతర్జాతీయ అవకాశాలపై కూడా విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్లేస్మెంట్ సెల్ అధికారి డాక్టర్ రాధాకృష్ణ సమన్వయంతో నిర్వహించబడింది అధ్యాపకులు డాక్టర్ పల్లవి డాక్టర్ మోహిత లు కూడా కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు విద్యార్థులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు ఈ సదస్సు ద్వారా విద్యార్థుల్లో ఉద్యోగ అవగాహన పెరిగింది భవిష్యత్తుపై స్పష్టత ఏర్పడింది

# నిధులు వస్తే అభివృద్ధి కానీ,నిధులు వస్తే కమిషన్లు కావు తెలుసుకో కమిషన్ రాజు : సూరంశెట్టి కిషోర్



మధిర జూలై 21 (వుదయం ప్రతినిధి) మధిర నియోజకవర్గానికి 10 సంవత్సరాల కాలంలో అభివృద్ధి కొరకు పట్టుమని పది రూపాయలు తీసుకురాని మాజీ నాయకుడు కమిషన్ రాజు మాట్లాడుతూ,మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు రోడ్లను పగలగొట్టి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రైనేజీ సిస్టంను సిద్ధం చేస్తుండగా,సీసీ రోడ్లు పగలగొట్టారు,విరగగొట్టారు,తారురోడ్లు పగలగొట్టారు, గుంటలమయం చేశారు అంటూ ఓ అమాయకపు మాటలు మాట్లాడుతున్నటువంటి కమిషన్ రాజు అభివృద్ధి అంటే పాడైపోయిన రోడ్లు పగలగొట్టి నూతన రోడ్లు నిర్మించే దశలో గుంటలు పడతాయి, రోడ్లను విస్తరణ జరుగుతాయి డ్రైనేజ్ సిస్టంను ఏర్పాటు చేసుకునే క్రమంలో రోడ్లు పగలగొడతారు, ప్రజలకు కొంత అసౌకర్యంగా ఉంటుందని మీకు తెలియకపోవచ్చు ఎందుకంటే ఈ పది సంవత్సరాల మీరు అటువంటి పనులు చేయించలేదు మీరు నిధులనుతేలేకపోయారు,పనులుచేయించలేకపోయారు.కేవలం కొద్దో గొప్పో నిధుల్లో కమిషనర్లుమాత్రమే తీసుకోగలిగారు. అందుకనే కమిషన్ ల గురించి బాగా మాట్లాడుతున్నారు.నిజంగా మీరు అద్భుతమైనటువంటి ఇంజనీర్ అయితే పాలనపై మంచి పట్టు ఉంటే మీ నాయకుడు కేసీఆర్ లాగానే గుంటలు తీయకుండా కాళేశ్వరం బ్యారేజ్ కట్టినట్టు రోడ్డు పగలగొట్టకుండానే నూతన రోడ్లు వేపించండి. డ్రైనేజ్ సిస్టం కొరకు రోడ్లు పగలగొట్టకుండానే డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసేటువంటి యంత్రాలను నువ్వు మీ కేసీఆర్ కనిపెట్టి ఉంటే అటువంటి యంత్రాలను ప్రవేశపెట్టండి.అభివృద్ధి చేయడం చేతగాక నిధులు తేవడం చేతకాక ప్రజలు మిమ్ములను తిరస్కరించి తెలంగాణ రాష్ట్రఉపముఖ్యమంత్రి, మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని ప్రజలు నాలుగో సారి కూడా అఖండ మెజార్టీ కట్టబెట్టి పరిపాలించే అవకాశాన్ని కల్పించారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మదిర నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే దాదాపు 4వేల కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి ముదిగొండ మండలం నుంచి ఎర్రుపాలెం మండలం వరకు రోడ్లు విస్తరణ ఇంటిగ్రేటెడ్ స్కూలు 100 పడకల ఆసుపత్రులు మధిరలో అత్యాధునిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తూనే మరోపక్క సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఈ రోజున లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఇవన్నీ ఇచ్చుకుంటూ సగటు పేదవాడు కూడా ఆనందపడే విధంగా ప్రజా రంజకంగా పరిపాలన కొనసాగిస్తుంటే దానిని చూసి ఓర్వలేని నువ్వు కమిషన్ల గురించి రోడ్లు గుంట్ల గురించి మాట్లాడుతున్నావు. అసలు నీకు నియోజకవర్గం గురించి కానీ మదిర లో జరిగే అభివృద్ధి గురించి గానీ మాట్లాడే అర్హత నీకు ఉందా ఒకసారి మత్తులో నుంచి బయటికి వచ్చి ఆలోచించి ఇంకొకసారి మాట్లాడు ఇష్టం వచ్చినట్లు నోరు ఉంది కదా అని మాట్లాడితే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరు అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటీ రామారావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, ఆవుల కిరణ్ కుమార్, సంపసాల రామకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పా వెంకయ్య బాబు, మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, దొండపాటి లక్ష్మీనారాయణ పుట్టా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ నాయకుడి జన్మదిన వేడుకలు

బెల్లంపల్లి, జులై21 (వుదయం ప్రతినిధి) బీజేపీ పార్టీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి జన్మదినం సందర్భంగా తాండూరు మండలంలోని భక్త మార్కండేయ దేవాలయంలో నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం ఆవరణలో మొక్కలునాటారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆశీర్వాదించాలని తన పుట్టినరోజు సందర్భంగా తిరుపతన్నా తన శ్రేయోభిలాషులు, అభిమానులను, కార్యకర్తలను, ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు, అభిమానులు ఆయనకు బర్త్ డే విశేష్ తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు,జిల్లా సీనియర్ నాయకులు రామగౌని మహీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్,గుజ్జేటి శేఖర్,రాజు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ సీఎం రేవంత్ రెడ్డి

-భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి.
-పిడుగుపాటు వల్ల మానవ పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు.
-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు.
-ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి.
-నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.
-వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు.
-వానాకాలం సాగు భారీ వర్షాలు సీజనల్ వ్యాధుల నియంత్రణ రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం






జగిత్యాల జూలై 21 (వుదయం ప్రతినిధి) జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు సోమవారం వానాకాలం సాగు భారీ వర్షాలు సీజనల్ వ్యాధుల నియంత్రణ రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహ వివేక్ వెంకటస్వామి వాకాటి శ్రీహరి సీతక్క శ్రీధర్ బాబు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్దం చేశామని అన్నారు నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని దీని కోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అన్నారు వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు నీటి నిల్వ లేకుండా చూడాలని ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు డ్రైయినేజీ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని ఆసుపత్రు లను ఆకస్మిక తనిఖీ చేసి పని తీరు పర్యవేక్షించాలని అన్నారు అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు రైతులకు అవసరమైన విత్తనాలు యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు విత్తనాల ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని 2 పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు.%శ్రీ% రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను 31 లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కింది స్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరెట్ నుండి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డీవో మధు సుధన్ జిల్లా ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూలై 21 (వుదయం ప్రతినిధి) మధిర నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ జాతర పండగ ఆనందాన్ని పొందిన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు దశాబ్ద కాలం నాటి కల కలగానే మిగిలిపోతుందేమో అనే రేషన్ కార్డు కోసం ఎదురుచూసే సగటు వ్యక్తుల యొక్క బాధలను పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రత్యక్షంగా చూచి చలించిన తెలంగాణ రాష్ట్ర అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్ కార్డుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ఈరోజు దాదాపు 95 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది .అందులో భాగంగా ఈరోజు తొండల గోపవరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి, చేబ్రోలు కృష్ణ ,షేక్ కన్నంసాహెబ్, వాసిరెడ్డి రవి కుమార్ లతో కలసి బోనకల్లు లో రేషన్ కార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జ్ లు నిడమానూరు వంశీకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య, మేడేపల్లి మాధవరావు, పేరం అవినాష్ ఎంపికైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంచి ప్రజా సేవకుడిని కోల్పోయాం.

## -ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ చిలుకూరు, జూలై 21(వుదయం) కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన సి పి ఐ పార్టీ సీనియర్ నాయకులు స్వతంత్ర సమరయోధులు కామ్రేడ్ దొడ్డా నారాయణరావు సంతాప సభలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించిన అనంతరం మాట్లాడుతూ జీవితాంతం నిస్వార్థ రాజకీయాలు చేశారని,ప్రజా సేవకై పరితపించి కమ్యూనిస్టు భావాలతోనే కన్ను మూసిన మహా నాయకుడు దొడ్డ నారాయణరావు అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మనకు ఇంకెవరూ ఉండరని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినా సామాన్య వ్యక్తి లా ఆటోలలో నే ప్రయాణించే వారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడెం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,కాంగ్రెస్ నాయకులు సామినేని రమేష్, కోదాడ పట్టణ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ఎస్ వి విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవంలో భాగంగా తాటి ఈత చెట్లను నాటిన ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్.

## -కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరకాల
## -గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్.

పరకాల జులై 21 (వుదయం ప్రతినిధి): పరకాల మండలంలోని లక్ష్మీపురం, నాగారం గ్రామాలలో సోమవారం పరకాల ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం ను పురస్కరించుకొని గీత కార్మికులు తాటి, ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్,ఎక్సైజ్ ఎస్సై సులోచన పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్,సులోచన మాట్లాడుతూ గీతావృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని, రాబోయే తరాల వారికి మన సంపద అయిన తాటి, ఈత వనాలను బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం నాగారం గౌడ సంఘ నాయకులు ఆముదాలపెల్లి తిరుపతి గౌడ్, ఏరుకొండ సంతోషం గౌడ్, బోల్లిపెల్లి మల్లయ్య గౌడ్, ఆముదాలపెల్లి యాదగిరి ఓదెలు,రవీందర్, గడ్డం నరహరి,మార్క శ్రీను,దూలం శ్రీను, కట్టగాని సుధాకర్, కిరణ్, మార్క రాజయ్య, సుధాకర్, పర్శయ్య పరకాల ఎక్సైజ్ సిబ్బంది, గౌడ గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# అతిథి అధ్యాపకులపై దరఖాస్తుల ఆహ్వానం.

జగిత్యాల జూలై 21 (వుదయం ప్రతినిధి) స్థానిక ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి వివిధ సబ్జెక్టులు బోధించుటకు అతిథి ఆధ్యాపకులకై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరిగెల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జగిత్యాలలో కామర్స్ 1 కంప్యూటర్ అండ్ అప్లికేషన్ 1 ఇంగ్లీష్ 1 చరిత్ర 1 గణిత శాస్త్రం 1 రాజనీతి శాస్త్రం 1 తెలుగు 2 బోధించుటకు అతిథి ఆధ్యాపకుల అవసరం కలదని పేర్కొన్నారు ఎందుకు సంబంధించి సబ్జెక్టులలో పిజి లో 55 శాతం మార్కులు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు పీహెచ్డీ నెట్ సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు బోధన అనుభవం సర్టిఫికెట్ గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును అర్హులైన అభ్యర్థులు జూలై 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల పని దినంలో తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ తో పాటు ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని తెలిపారు జూలై 25వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ నిర్వహించబడునని తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు హాజరు కావాలని తెలిపారు మరిన్ని వివరాలకు అకాడమీ కోఆర్డినేటర్ జి సాయి మధుకర్ 8121513671 కే సురేందర్ 9182629753 నెంబర్లలో సంప్రదించగలరని పేర్కొన్నారు

# కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి.

**–వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : వ్యవసాయ కార్మిక సంఘం**
**–జిల్లా సహాయ కార్యదర్శి తెలప్రోలు రాధాక్రిష్ణ**



మధిర జూలై 21 (వుదయం ప్రతినిధి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన రోజువారి కూలీల వేతన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెలప్రోలు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం,కండ్రిక గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూపెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2,500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి లేని పేదలకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం,కండ్రిక గ్రామలలో వ్యకాస సంఘం నూతన గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా కందుకూరి శ్రీను,ఇమెలమ్మ,రవినాయక్,కృష్ణవేణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రిలు కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాగులవంచ వెంకటరామయ్య, గామాసు జోగయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రభాకర్, వెంకటేశ్వర్లు,రాజు,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు సదవకాశం

**– కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు**
**– నూరు శాతం ఫలితాలతో మెరిసిన కళాశాల**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్: పది ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ఇంటర్, ఒకేషనల్ కోర్సుల్లో ప్రవేశానికి డోర్నకల్ కేజీబీవీ కళాశాల సదవకాశాన్ని కల్పిస్తుందని ప్రత్యేక అధికారి మున్ని ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25 వరకు కళాశాల నందు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ సీఈసీ(తెలుగు) మాధ్యమంలో 21 ఖాళీలు,ఒకేషనల్ ఎంపిహెచ్ డబ్ల్యు (ఇంగ్లీష్,తెలుగు) కోర్సులో ఐదు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు. గడిచిన విద్యా సంవత్సరం నూరు శాతం ఫలితాలతో జిల్లాస్థాయిలో మెరిసినట్లు వెల్లడించారు. విద్యార్థినీలకు నాణ్యమైన విద్య,వసతి సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు.

# అధునాతన సాంకేతిక కేంద్రాల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష



పెద్దపల్లి జిల్లా: జూలై 21 (వుదయం) ప్రతినిధి: తెలంగాణ అభివృద్ధి %-% 2047 దృష్ట్యా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆధునిక సాంకేతిక కేంద్రాల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు శిక్షణా కోర్సులను రూపొందించాలన్న దిశగా అధికారులకు సూచనలు చేశారు. ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన 49 కేంద్రాలతో పాటు మిగిలిన కేంద్రాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. మూడు దశల్లో మొత్తం 111 కేంద్రాలను అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి దశలో 25, రెండవ దశలో 40, మూడవ దశలో 46 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. జీనోమ్ వ్యాలీలో ఔషధ, జీవసాంకేతిక, జీవశాస్త్ర రంగాలకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అవసరమైన స్థలాన్ని కేటాయించి, ఆధునిక శిక్షణా వసతులతో ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణ పనులపై స్వయంగా తనిఖీలు చేపడతానని ముఖ్యమంత్రి తెలిపారు. పనుల పురోగతిలో జాప్యం లేకుండా నైపుణ్యం కలిగిన సంస్థల సేవలను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష రాష్ట్ర యువతకు నైపుణ్యం పెంపొందించి పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించేందుకు దోహదపడనుందని తెలిపారు.

# పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**–కె.టీ.ఆర్ జన్మదినం సందర్భంగా కుట్టు మిషన్లు పంపిణీ.**



పరకాల జులై 21(వుదయం ప్రతినిధి)::ఈ నెల 24న కె.టీ.ఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడికూడ మండలం లోని వివిధ గ్రామాల లో మరియు పరకాల పట్టణం లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల కి నడికూడ మండలం లోని మారుతి ఫంక్షన్ హాల్ లో కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపిన నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), నడికూడ మండల మాజీ వైస్ ఎంపిపి చందా కుమారస్వామి తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు... ఈ కార్యక్రమంలో నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, సుధాటి వేంకటేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు పోషాల అశోక్ గౌడ్, మండల యూత్ నాయకులు ముస్కే రాము, పోచంపల్లి రఘు, సురాబు శ్రీకాంత్, గుడికంధుల శివ, దోమ పవన్, దురిశెట్టి వెంకటేష్,కంధాల అశోక్,దండు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జూలై 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన నాయకులు పునుగోటి దామోదర్ రావు ప్రభాకర్ రావు సుగుణాకర్ రావు ల తల్లి పునుగోటి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు పునుగోటి దామోదర్ రావు ప్రభాకర్ రావు సుగుణాకర్ రావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆంక్షలు ఎత్తివేసి మండల అభివృద్ధికి బాటలు వెయ్యాలి



జన్నారం, జూలై 21(వుదయం విలేకరి) కవ్వాల్ అభయారణ్యంలో అటవీ ఆంక్షలు ఎత్తివేసి జన్నారం మండల అభివృద్ధికి బాటలు వెయ్యాలని బిఆర్ఎస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షులు రాజారాం రెడ్డి కోరారు. భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జన్నారంలో సామాజికవేత్త భూమాచారి చేపట్టిన దీక్షకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం భూమాచారి కి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు భరత్ కుమార్, ఫజల్ ఖాన్ వొల్లాల నర్సాగౌడ్ బి.శ్రీనివాస్, విక్రమ్, డి.ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జన్నారం, జూలై 21(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన బత్తుల సత్తన్న కుటుంబానికి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం, గ్రామస్తులు యాభై వేల ఒక వంద రూపాయలను సహాయం అందించారు. సత్తన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారు సోమవారం సత్తన్న కుటుంబ సభ్యులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అసోసియేషన్ తరఫున ఇరవై వేలు, గ్రామస్తుల తరఫున ముప్పై వేల ఒక వంద రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానం.

**–రక్త దానం చేసిన కోరుట్ల సేవాదల్ కార్యదర్శి షణ్ముక్**



కోరుట్ల జూలై 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మమత ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన విజయ (60)కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమవ్వగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు ను సంప్రదించారు వెంటనే స్పందించిన నాగరాజు సేవాదల్ కార్యదర్శి నీలి షణ్ముక్ పటేల్ కి విషయం తెలుపగా స్పందించిన నీలి షణ్ముక్ పటేల్ 10 వ సారి తన రక్తాన్ని దానం చేశారు ఈ సందర్భంగా రక్త దానం చేసిన షణ్ముక్ ను సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పేషెంట్ బంధువులు తదితరులు అభినందించారు

# యునైటెడ్ పోస్టర్స్ ఆధ్వర్యంలో జె ఎ సామ్యూల్ కు పరామర్శ



కోదాడ టౌన్ జూలై 21(వుదయం) కోదాడ నియోజకవర్గ సీనియర్ క్రిస్టియన్ నాయకులు ఇంటర్నేషనల్ స్పీకర్ రెవరెండ్ సామ్యూల్ కు ఇటీవల కంటి శస్త్ర చికిత్స జరగ్గా యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ కోదాడ నియోజకవర్గ ప్రెసిడెంట్ డాక్టర్ వి యేసయ్య సామ్యూల్ ను సోమవారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజారావు కో ఆర్డినేటర్ యం సుందరరావు, టౌన్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జూలై 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ సీనియర్ నాయకులు గోగికార్ భూమన్న ఇటీవల గుండెపోటుతో మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ నాయకులు దుమాల రాజ్ కుమార్ నక్కల రవీందర్ రెడ్డి ప్రవీణ్ రావు క్రాంతి శివాజీ భరత్ తదితరులు పాల్గొన్నారు

# పెంచికలపాడు, తుమ్మలచెరువు గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు




గద్వాల జులై 21 (వుదయం ప్రతినిధి) భవిష్య భారత్ ఎల్ టి ఐ. మైండ్ ట్రీ వారి సహకారంతో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు, తుమ్మలచెరువు గ్రామంలో సోమవారం ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. బిపి , షుగర్ టెస్ట్ లు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలను అందించడమే లక్ష్యమని తెలిపారు. పేషెంట్లు ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన మందులు చికిత్సలు అలాగే ఆరోగ్య సమస్య ఉంటే కచ్చితంగా వైద్యుల సలహాలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆహారపు అలవాటు జీవనశైలిలో మార్పులు మొదలైనవి వాటిని మార్చుకోవాలని కోరారు. ప్రతిరోజు వీలైనంత ఎక్కువ గా షుగర్ పేషెంట్లకు రొట్టెలు తినాలని సూచించారు. వైద్యులు ఆరోగ్య సమస్యలకు సరైన శిక్ష సూచిస్తారు కాబట్టి వారి సలహాలను కచ్చితంగా పాటించాలని అప్పుడే ఆరోగ్యకరమైన జీవనశలిని గడపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాగిణి, ఫార్మసిస్ట్ జిలాని,సీఓ హలీం పాష, ఆశ వర్కర్లు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఓ సిటీ స్టేడియం లో మొక్కలు నాటిన వాకర్స్ అసోసియేషన్

**–ముఖ్య అతిథిగా హాజరైన ఓసిటి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి**
**–మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న వాకర్స్**



వరంగల్, జూలై 21(వుదయం జిల్లా ప్రతినిధి) : ఓ సీటీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ కాశిబుగ్గ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉదయం వాకర్స్ గ్రౌండు యందు మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమానికి ఓ సిటి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘం అధ్యక్షుడు కంది రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రకృతి లో కనుమరుగవుతున్న పచ్చదనాన్ని కాపాడటానికి సామాజిక సేవా లో బాగంగా వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఏడు సంవత్సరాల క్రితం సుమారు 400 మొక్కలు నాటరు. సంఘం స్వంత డబ్బులతో ఫెన్సింగ్ వేసీ, నీరు పోసి కాపాడటం వలన అవి ఈరోజు వృక్షాలు గా మారి పచ్చదనం తో పాటు స్వచ్ఛమైన గాలిని అందరికీ ప్రసాదిస్తున్నాయనీ అన్నారు. ఈ సంవత్సరం కూడా ఈ వాకర్స్ గ్రౌండ్ లో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ప్రజలందరూ వారీ ఇంటి ముందు విరివిగా మొక్కలు నాటి వాటి అవసరం గూర్చి పిల్లలకు తెలియజేయాలని తెలిపాటు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి సంపత్, గడ్డం సతీష్ కుమార్, నర్సింహాచారి, కృష్ణమూర్తి, అశోక్, సంపత్, ఓం సీటీ రెసిడెంట్స్ సంఘం కార్యదర్శి దొంతుల శోభన్ తో పాటు అధిక సంఖ్యలో వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# తలకోన సిద్దేశ్వర స్వామి వారి కి విశేష పూజలు.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రావారిపాలెం, జూలై 20 (వుదయం ప్రతినిధి): మండలంలో ని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి వారి దేవస్థానము యందు సోమవారం స్వామి శ్రీ సిద్దేశ్వరి సిద్దేశ్వర స్వామి అమ్మ వార్లకు ఆలయ అర్చకులు ప్రసన్నస్వామి, ప్రసాద్ స్వామి ఆద్వర్యంలో అభిషేకములు,వివిధ పుష్పాలంకరణ తో పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు దర్శనం కల్పించి ఉచిత తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయింత్రం ప్రదోష కాలంలో అదికార నంది వాహనం పై స్వామి, అమ్మ వార్లునాలుగు మాడా వీదులో ఉరేగింపుగా భక్తులకు దర్శనం కల్పించి కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, రవీంద్రరాజు, పాలక మండలి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంజనేయ దేవాలయంలో మెహందీ వేడుకలు.




కోరుట్ల జూలై 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా మహిళలు మెహందీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గుంటుక నందన అన్నం మాలతి గాండ్లోజి మమత ముదిగంటి లత మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ కి ఆహ్వాన పత్రిక అందజేత.



జగిత్యాల జూలై 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో గల శ్రీదుర్గా సేవా సమితి పోచమ్మ వాడ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా కోరుతూ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ కు సోమవారం ఎమ్మెల్యే సంజయ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన దుర్గా సేవా సమితి పోచమ్మ వాడ సభ్యులు భక్తులు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు శ్రీ దుర్గా సేవా సమితి పోచమ్మ వాడ సభ్యులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్



## ఆటో ఎగుమతుల జోరు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆటోమొబైల్ ఎగుమతులు 22 శాతం వృద్ధి చెందినట్లు భారత ఆటోమొబైల్ తయారీదారుల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. ఈ కాలంలో మొత్తం ఎగుమతులు 14,57,461 యూనిట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి 11,92,566 యూనిట్లుగా ఉన్నాయి. ప్యాసింజర్ వాహన ఎగుమతులు రికార్డు స్థాయికి చేరటంతో పాటు ద్విచక్ర, వాణిజ్య వాహన విభాగాల్లో బలమైన పెరుగుదల ఈ వృద్ధికి కారణమని సియామ్ పేర్కొంది. జూన్ త్రైమాసికంలో ప్యాసింజర్ వాహన ఎగుమతులు 2,04,330 యూనిట్లుగా ఉన్నాయి. పశ్చిమాసియా సహా అమెరికా మార్కెట్లలో స్థిరమైన డిమాండ్ కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపింది. ఈ కాలంలో ద్విచక్ర, వాణిజ్య వాహన ఎగుమతులు 23 శాతం వృద్ధితో వరుసగా 11,36,942 యూనిట్లు, 19,427 యూనిట్లుగా ఉన్నాయి. జూన్ త్రైమాసికంలో దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ 96,181 యూనిట్లను ఎగుమతి చేసి మార్కెట్లో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. 2030 నాటికి దేశీయ ద్విచక్ర వాహన మార్కెట్లో వాటా 30 శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) వెల్లడించింది. ప్రస్తుతం దేశీయ మార్కె ట్లో 27 శాతం వాటాతో హోండా రెండో స్థానంలో ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ద్విచక్ర వాహన విక్రయాలు 1.88 కోట్ల యూనిట్లుగా ఉండగా హోండా మోటార్‌సైకిల్ విక్రయాలు 47.89 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. కాగా హీరో మోటోకార్ప్ 54.45 లక్షల యూనిట్ల విక్రయాలతో అగ్రస్థానంలో ఉంది.

## యుపిఐ చెల్లింపుల్లో మనమే టాప్..!




భారతదేశం యూపీఐ చెల్లింపులలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ప్రతి నెల 1800 కోట్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. జూన్ 2024లో 24.03 లక్షల కోట్ల రూపాయల లావాదేవీలు నమోదయ్యాయి. 49.1 కోట్ల మంది ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని ఉపయోగిస్తున్నారు. ఇప్పుడంతా డిజిటల్ కాలం అయిపోయింది. ఫిజికల్ క్యాష్ తీసుకోవడం ఇవ్వడం చాలా వరకు తగ్గిపోయిందనే చెప్పాలి. చిన్నా పెద్దా అన్ని అవసరాలకు కూడా యూపీఐనే వాడేస్తున్నారు. ప్రస్తుతం ఇండియాలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు పెరిగిపోయారు. అందుకు తగ్గట్టే.. డిజిటల్ చెల్లింపులు కూడా భారీగా పెరిగాయి. ఎంతలా అంటే యూపీఐ లావాదేవీల్లో ప్రపంచంలోనే ఇండియా నంబర్ వన్‌గా నిలిచింది. ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ సంస్థ తన నివేదికలో వెల్లడించింది. నేడు మన దేశంలో ప్రతి నెలా 1800 కోట్లకు పైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఐఎంఎఫ్ తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్లు యూపీఐ ద్వారా బదిలీ అయ్యాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. 2024లో ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీలు కాగా.. ప్రస్తుతం 32 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐ సేవలను అందిస్తున్నాయి. దేశంలో మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ప్రపంచంలో రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క మన దేశంలోనే జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి ఏడు దేశాల్లో యూపీఐ సేవలను అనుమతిస్తున్నాయి. బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వు బ్యాంకు యోచిస్తోంది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీల వల్ల యూపీఐ చెల్లింపులు ప్రజల్లో ఇంత ఆదరణ పొందాయి.

## మళ్లీ పెరిగిన పసిడి ధరలు..

బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల ఆల్‌టైమ్ హైకి చేరిన పసిడి ధర.. తగ్గినట్లే తగ్గి మళ్లీ లక్ష మార్క్ దాటింది. అటు వెండి కూడా ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఇలా గోల్డ్, సిల్వర్ ధరలు నాన్‌స్టాప్‌గా పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. తాజాగా.. బంగారం ధర మళ్లీ పెరగగా.. వెండి ధర స్థిరంగా కొనసాగుతోంది. జులై 21 2025 సోమవారం ఉదయం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,00,150 ఉంటే.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,800 లుగా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ. 110 మేర ధర పెరిగింది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది.

అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,00,150 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,800 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,26,000 గా ఉంది. విజయవాడ,



విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 లుగా ఉంది.

వెండి కిలో ధర రూ.1,26,000 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,300, 22 క్యారెట్ల ధర రూ.91,950 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,16,000 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,150 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,800 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,26,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 లుగా ఉంది.

## నిరాశపర్చిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

దిగ్గజ ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థిక ఫలితాలు నిరాశపర్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 1.31 శాతం తగ్గుదలతో రూ.16,258 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.16,475 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 83,701 కోట్లుగా నమోదు కాగా.. గడిచిన క్యూ1లో ఏకంగా




రూ.99,200 కోట్ల ఆదాయాన్ని సాధించింది. క్రితం క్యూ1లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మొత్తం వ్యయం రూ.63,467 కోట్లకు చేరింది. 2024-25 ఇదే క్యూ1లో రూ.59,817 కోట్ల వ్యయాలు చోటు చేసుకున్నాయి. గడిచిన త్రైమాసికంలో మొండి బాకీల కోసం రూ.14,442 కోట్లు కేటాయించింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని రూ.2,602 కోట్ల కేటాయింపులతో పోల్చితే భారీగా పెంచాల్సింది. 2024 జూన్ ముగింపు నాటికి 0.47 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు.. 2025 జూన్ 30 నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.4 శాతానికి పెరిగాయి. స్థూల అడ్వాన్సులు 6.7 శాతం పెరిగి రూ.26.53 లక్షల కోట్లకు, డిపాజిట్లు 16.2 శాతం వృద్ధితో రూ.27.64 లక్షల కోట్లకు చేరాయి. దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభాలు పెరిగాయి. 2025-26 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 15.5 శాతం వృద్ధితో రూ.12,768 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.11,059 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.19,553 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ1లో 10.6 శాతం పెరిగి రూ.21,635 కోట్లకు చేరింది. ఏడాదికేడాదితో పోల్చితే బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.15 శాతం నుంచి 1.67 శాతానికి తగ్గాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 జూన్‌తో ముగిసిన ప్రథమ త్రైమాసికం (క్యూ1)లో యెస్ బ్యాంక్ నికర లాభాలు 59 శాతం పెరిగి రూ.801 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.502 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. గడిచిన క్యూ1లో ఈ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 5.7 శాతం పెరిగి రూ.2,371.5 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల ఎన్‌పిఎలు 1.6 శాతం, నికర ఎన్‌పీఏలు 0.3 శాతంగా నమోదయ్యాయి.

## యూనియన్ బ్యాంక్ లాభాల్లో 12 శాతం వృద్ధి




ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 12 శాతం వృద్ధితో రూ.4,116 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 3,679 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.30,874 కోట్లుగా ఉన్న ఆదాయం.. గడిచిన క్యూ1లో రూ.31,791 కోట్లకు పెరిగింది. వడ్డీ ఆదాయం 27,296 కోట్లకు చేరింది. 2024-25 క్యూ1లో వడ్డీ ఆదాయం రూ.26,364 కోట్లుగా చోటు చేసుకుంది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు క్రమంగా మెరుగుపడుతూ.. గడిచిన త్రైమాసికంలో 3.52 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 4.54 శాతం స్థూల ఎన్‌పీఏలు నమోదయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు 0.90 శాతం నుంచి 0.62 శాతానికి తగ్గాయి. మొండి బాకీల కోసం కేటాయింపులు 1,1,53 కోట్లకు తగ్గాయి. 2024-25 ఇదే జూన్ త్రైమాసి కంలో మొండి బాకీల కోసం రూ.1,651 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో సెంట్రల్ బ్యాంక్ నికర లాభాలు 33 శాతం పెరిగి రూ.1,169 కోట్లకు చేరాయి. ముఖ్యంగా కీలక ఆదాయం పెరగడంతో పాటుగా, మొండి బాకీలు తగ్గడంతో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.880 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.9,500 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన క్యూ1లో రూ.10,374 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.54 శాతం నుంచి 3.13 శాతానికి పరిమితమయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు కూడా 0.73 శాతం నుంచి 0.40 శాతానికి దిగివచ్చాయి.

## భారత్ నుంచి తరలిన 5 బిలియన్ల పెట్టుబడులు



పెట్టుబడిదారులకు భారత ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయంగా కనబడుతున్నట్లు లేదు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు విదేశాల్లో పెట్టుబడులకు ఎక్కువగా మొగ్గు చూపిస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు భారత్ నుంచి బయటకు వెళ్లిన ఎఫ్‌డిఐల గణంకాలే నిదర్శనం. ప్రస్తుత ఏడాది జూన్‌లో బయటికి తరలిపోయిన ఎఫ్‌డీఐలు 5.03 బిలియన్ డాలర్లకు చేరింది. గతేడాది ఇదే నెలలో ఈ మొత్తం 2.9 బిలియన్ డాలర్లతో పోల్చితే దాదాపు 74 శాతం పెరుగుదల చోటు చేసుకుందని స్వయంగా ఆర్‌బిఐ గణంకాలే స్పష్టం చేస్తున్నాయి. విదేశాలకు తరలిపోయిన వాటిలో ఈక్విటీ పెట్టుబడులు 2.04 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇవి గతేడాది ఇదే నెలలోని 670.7 మిలియన్ డాలర్లతో పోల్చితే మూడు రెట్ల పెరుగుదల చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ కాలంలో విదేశాలకు తరలిపోయిన పెట్టుబడులు 6.64 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 4.3 బిలియన్ పెట్టుబడులు తరలిపోయాయి.

# జాతీయం – అంతర్జాతీయం



## 22 నిమిషాల్లోనే పాక్ ఉగ్ర స్థావరాలను భూ స్థాపితం చేశాం

22 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్రస్థావరాలను మట్టుబెట్టామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాలం సమావేశాలు ప్రారంభం సందర్భంగా.. పార్లమెంటు ప్రాంగణంలో ప్రధాని మాట్లాడారు. తొలిసారి ఆపరేషన్ సిందూర్ గురించి పలు విషయాలను పంచుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా.. పాకిస్థాన్ ఉగ్రస్థావరాలను మన ఆర్మీ భూ స్థాపితం చేసిందని చెప్పారు. మేడిన్ ఇండియా ఆయుధాలతో ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని.. ఆ ఆయుధాలు వాటి సత్తా నిరూపించుకున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా ప్రపంచానికి తెలిసిందని.. భారత సైనిక బలాన్ని ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయని తెలిపారు. మావోయిస్టు ముక్త్ భారత్?లో ముందడుగు వేశామని, దేశంలో మావోయిజం దాదాపుగా అంతమైందని ప్రదాని చెప్పారు. అనేక ప్రాంతాలను మావోయిస్టుల నీడ నుంచి బయటకు తీసుకొచ్చామని.. వందలాది జిల్లాలు నక్సల్ ఫ్రీ జోన్లుగా మారిపోయాయని ఆయన తెలిపారు. రెడ్ కారిడార్లు గ్రీన్ జోన్లుగా మారుతున్నాని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా పడుతున్నాయని.. వర్షాల వల్ల రైతులకు ఎంతో లాభదాయకమని మోడీ అన్నారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానన్నారు. ఇక, యాక్సియం-4 మిషన్?పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. అంతరిక్షంలో భారత్ కొత్త చరిత్ర సృష్టించిందని ప్రధాని మోడీ అన్నారు.

## 2006 ముంబై రైలు పేలుళ్ల కేసు.. 12 మందిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు

ముంబై: 2006 ముంబై రైలు పేలుళ్ల కేసులో 12 మంది నిందితులను నిర్దోషులుగా సోమవారం బాంబే హైకోర్టు ప్రకటించింది. జస్టిస్ అనిల్ కిలోర్, శ్యామ్ చందక్‌లతో కూడిన ప్రత్యేక ధర్మాసనం సోమవారం ఉదయం సంచలన తీర్పు వెలువరించింది. నిందితులపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ పూర్తిగా విఫలమైందని పేర్కొంది. గతంలో విధించిన మరణశిక్షలు, జీవిత ఖైదులను సమర్థించడానికి నిరాకరించిన న్యాయస్థానం.. వారికి విధించిన శిక్షలను రద్దు చేసింది. కాగా, జూలై 11, 2006న రద్దీ సమయంలో పశ్చిమ రైల్వే లైన్‌లోని ముంబై సబర్బన్ రైళ్లలో ఏడు బాంబు పేలుళు సంభవించాయి. ఈ వరుస బాంబు దాడుల్లో 189 మంది మృతి చెందగా.. 800 మందికి పైగా గాయపడ్డాయి. ఫస్ట్-క్లాస్ కంపార్ట్‌మెంట్‌లను లక్ష్యంగా చేసుకుని ప్రెషర్ కుక్కర్ కంటైనర్లలో బాంబులు పెట్టి పేల్చిన సంఘటనలు ముంబై నగరాన్ని తీవ్ర భయాందళనకు గురిచేశాయి. ఈ బాంబు దాడుల్లో పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. 2015లో ప్రత్యేక కోర్టు ఈ కేసులో 12 మందిని దోషులుగా నిర్ధారించింది. వారిలో ఐదుగురికి మరణశిక్ష విధించగా.. మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించింది. తర్వాత దోషులు తమ శిక్షలపై న్యాయస్థానంలో అప్పీల్ చేసుకున్నారు. తాజాగా ఈ కేసులో బాంబే హైకోర్టు 12 మందిని నిర్ధోషులుగా ప్రకటిస్తూ తీర్పు వెల్లడించింది.

## కోటి మంది శరణార్థులపై ప్రభావం

నిధులలో కోత కారణంగా కోటి మందికి పైగా శరణార్థులు మానవతా సహాయాన్ని పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదమున్నదని ఐక్యరాజ్య సమితి శరణార్థి సంస్థ (యూఎన్‌హెచ్‌సీఆర్) హెచ్చరించింది. నిధుల కొరతకు సంబంధించి ఇది ఒక నివేదికను కూడా విడుదల చేసింది. ఈ ఏడాది నిర్దేశించిన నిధుల లక్ష్యం 10.6 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ఇందులో 23 శాతమే అందిందని వివరించింది. నిధుల కోత ఫలితంగా ఈ ఏడాది చివరి నాటికి మొత్తం బడ్జెట్ 3.5 బిలియన్ డాలర్లు మాత్రమే ఉంటుందనీ, అది 122 మిలియన్ల మంది శరణార్థులు, ప్రజల అవసరాలను తీర్చటానికి మాత్రమే సరిపోతుందని ఆ నివేదిక పేర్కొన్నది. నిధులను పొందే విషయంలో తాము క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నామని యూఎన్‌హెచ్‌సీఆర్ ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ డైరెక్టర్ డొమినిక్ హైడే తెలిపారు. 11.6 మిలియన్ల మంది శరణార్థులు, ప్రజలు యూఎన్‌హెచ్‌సీఆర్ కల్పించే మానవతా సాయాన్ని కోల్పోతారేమోన్న భయాందోళనలో తామున్నామని వివరించారు. అయితే ఏయే దేశాలు తాము అందించే నిధులలో కోత విధించాయన్న వివరాలను మాత్రం నివేదిక పేర్కొనలేదు. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత యూఎన్‌హెచ్‌సీఆర్‌కు అందించే నిధుల్లో కోత విధించారు. గతేడాది ఈ ఏజెన్సీకి అందిన నిధుల్లో 40 శాతం, అంటే రెండు బిలియన్ డాలర్లకు పైగా యూఎస్ నుంచే సమకూరింది. అయితే ఈ సారి మాత్రం ఆ నిధులలో యూఎస్ కోతను విధించింది. ఈ నేపథ్యంలో యూఎన్‌హెచ్‌సీఆర్ నివేదిక రావటం గమనార్హం. సూడాన్, మయన్మార్, అఫ్ఘనిస్తాన్ వంటి అనేక దేశాల్లో దాదాపు 1.4 బిలియన్ డాలర్ల విలువైన సహాయ కార్యక్రమాలను నిలిపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని యూఎన్‌హెచ్‌సీఆర్ వివరించింది.

## మహారాష్ట్రలో ఓ దొంగ బాబా వీరంగం..



మహారాష్ట్ర శంభాజీనగర్‌లో ఓ వ్యక్తి, తనను తాను బాబాగా ప్రకటించుకుని వీరంగం సృష్టిస్తున్నాడు. ప్రజలను కర్రలతో కొట్టడం, బూట్లు నాకమని బలవంతం చేయడం, వైద్యం పేరుతో "మూత్రం"తాగించడం వంటి ఈ అమానవీయమైన సంఘటనకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదంతా ఓ వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేయడంతో సదురు దొంగ బాబా బాగోతం వెలుగు చూసింది. ప్రస్తుతం, బాబాగా చెలమణీ అవుతున్న వ్యక్తి, తన అనుచరులతో కలిసి పరారీలో ఉన్నాడు.వైరల్ అవుతున్న వీడియోలో వ్యక్తిని సంజయ్ రంగనాథ్ పగర్‌గా గుర్తించారు. వైరల్ అవుతున్న వీడియోలో, ఒక యువకుడిని బలవంతంగా పైకి ఎత్తి అతడి ముక్కుపై బూటుతో కొడుతున్నట్లు ఉంది. జూలై 17న ఈ వీడియో రికార్డ్ చేయబడినట్లు ఉంది. బాబాగా చెబుతున్న వ్యక్తి, మరొక వ్యక్తిని నేలపై పడుకోబెట్టి, మెడపై కాలుతో తొక్కుతూ బెదిరించడం చూడవచ్చు.

ఈ సంఘటన ఛత్రపతి సంభాజీ నగర్ లోని మూఢనమ్మకాల వ్యతిరేక కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. వారు గ్రామానికి వెళ్లి బాబాను అసలు రంగును బయటపెట్టారు. ఆ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి నుంచి బాబా కనిపించకుండా పోయాడు. ఇతడి కోసం పోలీసులు రెండు టీంలుగా వెతుకుతున్నారు.

## హెచ్-1బీ జారీలో కీలక మార్పులు





అమెరికాలోని డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం హెచ్-1బీ వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పులకు సిద్ధమవుతున్నది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్ ఫర్ రివ్యూ కార్యాలయానికి పంపింది. వాస్తవానికి ఎన్ని హెచ్-1బీ వీసాలు జారీ చేయాలనే చట్టపరమైన పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉంది. వీటిల్లో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ ఉన్న వర్కర్ల కోసం రిజర్వు చేశారు. ఇక ఎటువంటి పరిమితి లేని వీసాలను విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. 2026 కోసం వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడంతో ప్రాసెస్‌ను నిలిపివేసినట్టు యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో 2026 సంవత్సరానికి లాటరీ విధానం ఉండకపోవచ్చు. ప్రస్తుతం పరిమితి ఆధారంగా లాటరీ విధానంలో వీసా దారులను ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియ తర్వాత ఆయా కంపెనీలు తమకు వచ్చిన వీసాల్లో అక్టోబర్ నాటికి విధుల్లో చేరాల్సిన కార్మికుల దరఖాస్తులను సమర్పిస్తాయి. ట్రంప్ తొలివిడత అధికారంలోకి వచ్చాక.. లాటరీ విధానంలో కాకుండా.. సదరు పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారంగా వీసాలు జారీ చేశారు. కంపెనీలు మరింత మంది ఉన్నత స్థాయి నిపుణులను నియమించుకొనేలా ప్రోత్సహించేందుకు ఈ విధానం అమలు చేసినట్టు తెలుస్తోంది. దీంతోపాటు తక్కువ శ్రేణి జీతాలున్న పొజిషన్లలో విదేశీయుల నియామకాలను నియంత్రించేందుకు ఉపయోగపడింది. నాడు 'బై అమెరికన్, హైర్ అమెరికన్' అనే కార్యక్రమం కింద దీనిని నిర్వహించారు. 2021లో బైడెన్ అధికారంలోకి వచ్చాక దీనిని పక్కన పెట్టారు. ఇక తాజాగా డీహెచ్‌ఎస్ పంపిన ప్రతిపాదనపై దాదాపు 1,000 వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చినట్టు బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ చేసింది. దీని వల్ల హెచ్-1బీ ఉద్యోగులు తక్కువగా అందుబాటులో ఉంటారని పేర్కొంది.

## ఒబామా అరెస్ట్.. వీడియో పోస్ట్ చేసిన ట్రంప్

అమెరికాలో చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టం కంటే ఎవరూ ఎక్కువ కాదని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా ఊచలు లెక్కబెట్టాల్సిందేనని చెప్పారు. ఈ విషయంలో మాజీ అధ్యక్షులతో పాటు పదవిలో ఉన్న అధ్యక్షులకూ మినహాయింపు లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్ బీఐ) అధికారులు అరెస్టు చేస్తున్న వీడియోను ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్ లో పంచుకున్నారు. ఈ వీడియోను కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ) సాయంతో సృష్టించారు.అమెరికా అధ్యక్ష భవనంలోని ఓవల్ ఆఫీసులో ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చర్చిస్తూ ఉండగా ఇద్దరు ఎఫ్ బీఐ అధికారులు అక్కడికి వస్తారు.. ఒబామా చేతులకు బేడీలు వేసి అక్కడి నుంచి తీసుకెళతారు. అంతకుముందు మాజీ అధ్యక్షులు, సీనియర్ చట్ట సభ్యులు 'చట్టానికి ఎవరూ అతీతులు కాదు' అని చెప్పడం కనిపిస్తుంది. ఒబామాను జైలుకు తరలించిన అధికారులు ఆయనకు ఖైదీ దుస్తులు తొడిగి సెల్ లోకి పంపిస్తారు. ఖైదీ దుస్తుల్లో ఒబామా జైలు గది ఊచల వెనక నిల్చోవడంతో వీడియో ముగుస్తుంది. కాగా, ఒబామా అరెస్టు తతంగం మొత్తాన్నీ ట్రంప్ చిరునవ్వుతో వీక్షించడం వీడియోలో చూడవచ్చు. అయితే, ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ట్రంప్.. ఏఐ సహాయంతో దీనిని తయారు చేశామనే విషయం చెప్పకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధ్యక్షుడు ట్రంప్ బాధ్యతారహితంగా ప్రవర్తించారని పలువురు రాజకీయవేత్తలు విమర్శిస్తున్నారు.

## వియత్నాంలో బోటు బోల్తా



వియత్నాంలో ఘోర ప్రమాదం జరిగింది. పర్యాటకుల బోటు బోల్తా పడటంతో 37 మంది మరణించినట్టు స్థానిక మీడియా ఆదివారం వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం .. శనివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. ఉత్తర వియత్నాంలోని క్వాంగ్ నిన్హ్ ప్రావిన్స్‌లోని హాలాంగ్ బే వెళుతుండగా అకస్మాత్తుగా ఉరుములతో భారీ వర్షం కురిసింది. దీంతో బోటు బోల్తాపడినట్టు వియత్నాం మీడియా తెలిపింది. ఆ సమయంలో బోటులో 48 పర్యాటకులతో పాటు ఐదుగురు సిబ్బంది ఉన్నారు. 47 మందిలో పది మందిని రక్షించగా, 37 మంది మరణించినట్టు తెలిపింది. మృతుల్లో 20 మందికి పైగా చిన్నారులు ఉన్నట్టు పేర్కొంది. నలుగురు బాధితులను గుర్తించాల్సి వుందని తెలిపింది. ప్రయాణికుల్లో అధిక భాగం హనోయి నుంచి వచ్చినట్టు సమాచారం. జులై 20 (ఆదివారం) తెల్లవారుజామున విన్హ్‌జాన్హ్ 58 పర్యాటక బోటును ఒడ్డుకు తీసుకువచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ అత్యవసర ప్రకటన జారీ చేశారు. రక్షణ శాఖ, ప్రజా భద్రతా శాఖ మరియు ఇతర సంబంధిత మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీలు, స్థానిక అధికారుల సమన్వయంతో సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు.

## చర్చకు సిద్ధంగా ఉంటే..మాకెందుకు ఛాన్స్ ఇవ్వట్లేదు



లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడటానికి అవకాశం ఉండాలి అని ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదు అని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని ఎంపీ ప్రియాంక గాంధీ సవాల్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్?కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొనింది. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగింది. ఇవాళ వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా లోక్ సభలో తీవ్ర గందరగోళం కొనసాగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్?పై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. అలాగే, వాయిదా తీర్మానాలపై చర్చించాలని కోరారు. దానికి స్పీకర్ ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు లోక్ సభలో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది.

## మాతా వైష్ణో దేవి యాత్ర మార్గంలో విరిగిపడిన కొండచరియలు..

జమ్మూ కాశ్మీర్: జమ్మూ కాశ్మీర్‌లో సోమవారం తెల్లవారుజామున కుండపోత వర్షాల కారణంగా కత్రాలోని మాతా వైష్ణో దేవి యాత్ర మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి.

యాత్ర ప్రారంభ ప్రదేశం బంగంగా ప్రాంతానికి సమీపంలో ఉదయం 8 గంటల సమయంలో కొండచరియలు విరిగిపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పలువురు యాత్రికులు గాయపడ్డారు. కాట్రా నుండి భవన్ వరకు పాత యాత్ర మార్గంలో ఉన్న బంగంగా ప్రాంతంలోని



పర్వతం నుండి అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడటంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

పుణ్యక్షేత్ర బోర్డు సిబ్బంది, పోలీసు సిబ్బందితో సహా రెస్క్యూ బృందాలు సమాచారం అందిన వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించి యాత్రికులను సురక్షితంగా తరలించారు. గాయపడిన యాత్రికులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. యాత్ర ట్రాక్ వెంట నిర్మించిన షెల్టర్లు కూడా కొండచరియలు విరిగిపడటం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయని.. అదృష్టవశాత్తూ, రెస్క్యూ బృందాల సకాలంలో రావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షుల తెలిపారు. ఈ మార్గం పుణ్యక్షేత్రాన్ని సందర్శించే యాత్రికులు ఉపయోగించే పురాతన, అత్యంత తరచుగా ఉపయోగించే మార్గాలలో ఒకటి. దీని ద్వారా ప్రతిరోజూ వేలాది మంది నడుస్తారు. ఈ సంఘటన తర్వాత ఆ మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.

## సభలో రమ్మీఆడుతూ కెమెరాకు చిక్కిన మంత్రి

మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా వ్యవసాయ శాఖమంత్రి మాణిక్ రావ్ కోకాటే సభలో తన మొబైల్ ఫోన్ లో ఆన్ లైన్ లో రమ్మీ గేమ్ ఆడుతూ కెమెరా కంటికి చిక్కారు. వీడియో బయటకు రావడంతో మంత్రి వివాదంలో చిక్కు కున్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ ) నాయకుడు రోహిత్ పవార్ షేర్ చేసిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. దీంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు మంత్రిపైన, ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోశారు.



తక్షణం మంత్రిని బర్తరఫ్ చేయాలని కోరారు. రాష్ట్రం తీవ్రమైన వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రి వ్యవహరిస్తున్న తీరును రోహిత్ పవార్ విమర్శించారు.రోహిత్ పవార్ పార్టీ అధినేత శరద్ పవార్ కు వరుసకు మనుమడు అవుతారు.మహారాష్ట్రలో వ్యవసాయరంగం సమస్యలతో కొట్టుమిట్లాడుతోంది, రోజూ కనీసం 8 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఏమీ చేయలేని వ్యవసాయ మంత్రికి రమ్మీ ఆడడానికి చక్కటి సమయం దొరికినట్లు అన్పిస్తోందని రోహిత్ పవార్ ఎక్స్ లో ఒక పోస్ట్ లో కామెంట్ చేశారు. తప్పుదారి పట్టిన మంత్రులు, ప్రభుత్వానికి పంటల భీమా, రుణమాఫీ, వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు కోరే రైతుల గోడు పట్టదా అని రోహిత్ పవార్ నిలదీశారు.

కాగా, ఆన్ లైన్ లో రమ్మీ ఆడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి మాణిక్ రావ్ కోకడే అజిత్ పవార్ ఎన్ సీపీ వర్గానికి చెందిన వారే.కాగా, మాణిక్ రావ్ కోకడే మరొకరిపై నెపం నెట్టే ప్రయత్నం చేశారు. ఎవరో తన ఫోన్ లో గేమ్ డౌన్ లోడ్ చేసుకున్నారని, దానిని తొలగించేందుకు తాను యత్నిస్తుండగాఎవరో వీడియోను రికార్డ్ చేశారని మంత్రిఅన్నారు. ఇది ప్రతిపక్షాల కుట్ర అని ఆయన ఆరోపించారు.

## మైనింగ్ ప్రాజెక్ట్ వద్దు ఈక్వెడార్‌లో రైతుల ఆందోళనలు

దక్షిణ అమెరికా దేశమైన ఈక్వెడార్‌లోని లాస్ నావేస్‌లో రైతులు మైనింగ్ ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ గత వారం నుంచి ఆందోళనలు చేస్తున్నారు. దీని వల్ల తమ జీవనోపాధి పోతుందనీ, నీటి వనరులు కోల్పోతామని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ ప్రాజెక్ట్ చేపట్టిన సంస్థ దేశాధ్యక్షుడు డానియల్ నొబోవా కుటుంబ సభ్యులకు చెందిందనీ, అందుకే నిరసనలను అణిచేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. లాస్ నావేస్ ప్రాంతంలో బంగారం, వెండి, జింక్ వంటి విలువైన ఖనిజాలను గుర్తించారు. దీన్ని ఎల్ డోమో గని అంటారు. వీటిని వెలికితీసే ప్రాజెక్ట్‌ను క్యూరీమైనింగ్ సంస్థ చేపట్టింది. అయితే దీనితో తమ వ్యవసాయం, పసుసంపద, నీటి వనరులు దెబ్బతింటాయని రైతులు, గ్రామీణ ప్రజలు గతకొంతకాలంగా ఉద్యమిస్తున్నారు. శనివారం నాడు స్థానికులకు పోలీసులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నొబోవా ప్రభుత్వం నిరసనకారుల శిబిరాలను తొలగించిందని, వందలాది మందిని అరెస్ట్ చేసిందని, అనేకమంది గాయపడ్డారని ఆ దేశ మీడియా వెల్లడించింది. రాజకీయ విశ్లేషకురాలు, వామపక్ష కార్యకర్త అయిన పామెలా విటెరీ ఈ గని ప్రాజెక్ట్‌తో రైతులు తీవ్రంగా నష్టపోతారనీ, దీని వెనకాల ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని, పోలీసుల ద్వారా నిరసనలను అణిచేసి వనరులు దోచుకోవడానికి కంపెని చూస్తుందని విమర్శించారు. మౌనంగా ఉంటే కార్పోరేట్ కంపెనీలు దేశాన్ని దోచుకుంటాయనీ, ఈ పోరాటం ఇక్కడికే పరిమితం కాదని పర్యావరణ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## రష్యాలో భారీ భూకంపం

రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పానికి, హవాయిలోని కొన్ని ప్రాంతాలకు పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం(పీటీడబ్ల్యూసీ)..

సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత ప్రమాదమేమీ ఉండదని చెప్పింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు సూచనలు జారీ చేశారు. భూకంప కేంద్రం పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్కా నగరానికి తూర్పున 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహా సముద్రంలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. దీనికి ముందు దాదాపు గంట సమయంలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్టు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) తెలిపింది. వీటిల్లో 7.4 తీవ్రతతో కూడిన భూకంపంతో సునామీ వచ్చే అవకాశం ఉన్నట్టు హెచ్చరించింది.

# చక్కని ఆరోగ్యం

## తిన్న వెంటనే గ్రీన్ టీ తాగితే ప్రమాదంలో పడినట్లే..



ప్రస్తుతం ఆరోగ్యం కోసం చాలామంది గ్రీన్ టీ తాగుతున్నారు. దీని రుచి కొంతమందికి నచ్చకపోయినా ప్రయోజనాల కోసం తాగడం మొదలుపెడుతున్నారు. కాగా ఈ టీ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లను మేరుపరుస్తుంది. గ్రీన్ టీ తాగితే టైప్-2 డయాబెటిస్ సమస్య దూరమవుతుంది. అయితే కొంతమంది భోజనం చేసిన వెంటనే గ్రీన్ టీ తాగుతున్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా చాలామంది అనారోగ్యం బారిన పడుతున్నారు. కాబట్టి అందరూ ఆరోగ్యంపై దృష్టిసారించాలి. ప్రస్తుతం ఆరోగ్యం కోసం చాలామంది గ్రీన్ టీ తాగుతున్నారు. దీని రుచి కొంతమందికి నచ్చకపోయినా ప్రయోజనాల కోసం తాగడం మొదలుపెడుతున్నారు. కాగా ఈ టీ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లను మేరుపరుస్తుంది. గ్రీన్ టీలో ముఖ్యంగా కాటెచిన్లు అనే యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు కణాల నష్టం నుంచి రక్షించడానికి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి మొత్తం శ్రేయస్సును ప్రోత్సహించడానికి సహాయపడతాయి. మెదడు పనితీరు మెరుగుపడటం, బరువు నిర్వహణకు మద్దతు ఇవ్వడం మరియు గుండె ఆరోగ్యం మరియు చర్మంపై సానుకూల ప్రభావాలు వంటి కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయి. అయితే భోజనం చేసిన వెంటనే తాగితే మాత్రం సమస్యలు తప్పవు. దీని కారణంగా ఆరోగ్యకార పోషకాలను గ్రహించడం కష్టతరం మారుతుంది. పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉన్న గ్రీన్ టీ జీర్ణక్రియకు ఉపయోగపడినప్పటికి భోజనం చేసిన వెంటనే దీన్ని తీసుకోకూడదు. దీనిలోని కెఫిన్, టానిన్లు జీర్ణక్రియకు హాని కలిగించి అజీర్తికి కారణం అవుతాయి. కొంతమందికి ఉదయాన్నే ఏమి తినకుండా ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగడం అలవాటు. అయితే ఈ పద్ధతి శరీరానికి హాని కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో దీన్ని తీసుకుంద వికారం పుడుతుంది. దీనిలో ఉన్న టానిన్లు కారణంగా కడుపులో యాసిడ్ పెరిగి కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు వస్తాయి.

## యాపిల్ గింజలతో ఆ సమస్యల ప్రమాదం..

రోజూ ఒక యాపిల్ తింటే పలు రోగాలను దూరం చేసుకోవచ్చునని డాక్టర్లు చెబుతుంటారు. వారు చెప్పినట్లే ఈ పండులో బోలెడు పోషకాలు ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరాన్ని పలు వ్యాధుల నుండి దూరంగా ఉంచుతాయి. ఈ సంగతి పక్కన పెడితే మనలో చాలామంది గింజలు తీసేసి యాపిల్‌ను తింటుంటారు. అయితే కొందరు మాత్రం గింజలు కూడా తినేస్తుంటారు. అయితే ఇలా తినడం వల్ల పలు సమస్యలు తలెత్తుతాయట. దీనికి సంబంధించి యాపిల్ విత్తనాలపై ఇటీవల జరిపిన శాస్త్రీయ పరిశోధనలో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. యాపిల్ గింజల్లో అమిగ్డాలిన్ అనే విష సమ్మేళనం ఉంటుంది. వీటిని తిన్నా, నమిలిలా అమిగ్డాలిన్ హైడ్రోజన్ సైనైడ్‌గా మారుతుంది. ఇది శరీరానికి చాలా హానికరం. అందుకే పెద్ద మొత్తంలో యాపిల్ గింజలను తీసుకోకూడదంటున్నారు పరిశోధకులు. అమిగ్డాలిన్ సాధారణంగా రోసేసి కుటుంబానికి చెందిన పండ్ల విత్తనాలలో అధిక మొత్తంలో ఉంటుంది. ఆపిల్, బాదం, ఆప్రికాట్లు, పీచెస్, చెర్రీస్ తదితర పండ్లలో ఇది ఎక్కువగా ఉంటుంది. దీనిని విషంగా పరిగణిస్తారు.



ఇది శరీరంలోని కణాలకు ఆక్సిజన్ చేరకుండా చేస్తుంది. చిన్న మొత్తంలో సైనైడ్ శరీరానికి స్వల్పకాలిక తేలికపాటి నష్టాన్ని కలిగిస్తుంది. ఇందులో తలనొప్పి, గందరగోళం, అలసట, నీరసం తదితర సమస్యలు తలెత్తుతాయి. ఇక శరీరంలో సైనైడ్ ఎక్కువగా ఉంటే అధిక రక్తపోటు, స్ట్రోక్స్, మూర్ఛ వంటి తీవ్రమైన సమస్యలు కలుగుతాయి. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి మరణం కూడా సంభవించవచ్చు. అమిగ్డాలిన్ పరిమాణం యాపిల్ రకాన్ని బట్టి ఉంటుంది. అమిగ్డాలిన్ ప్రాణాంతకం కానప్పటికీ శరీరానికి హానికరం అని చెప్పుకోవాలి. అందుకే చిన్న పిల్లలకు గింజలు తీసేసిన యాపిల్‌ను తినిపించాలంటున్నారు నిపుణులు. 2015 పరిశోధనల ప్రకారం, ఒక గ్రాము ఆపిల్ గింజలలో అమిగ్డాలిన్ ఒకటి నుంచి నాలుగు మిల్లీగ్రాముల మధ్య ఉంటుంది. ఇది వివిధ రకాల ఆపిల్‌లను బట్టి ఉంటుంది. అయితే, విత్తనాల నుంచి విడుదలయ్యే సైనైడ్ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. 50-300mg హైడ్రోజన్ సైనైడ్ ప్రాణాంతకం కావచ్చు. ఒక గ్రాము ఆపిల్ గింజలో 0.6mg హైడ్రోజన్ సైనైడ్ ఉంటుంది. అంటే 80 నుంచి 500 గింజలు తింటే మనిషికి ప్రాణాపాయం తప్పదు.

ఇక పరిశోధనలో, శాస్త్రవేత్తలు అమిగ్డాలిన్‌ను నివారించడానికి, యాపిల్స్ తినడానికి, యాపిల్ జ్యూస్ తాగే ముందు వాటి విత్తనాలను తొలగించడం మంచిదని సలహా ఇచ్చారు. ముఖ్యంగా పిల్లలకు ఆపిల్ గింజలు తీసిన తర్వాత తినిపించాలి.

## అలా చేస్తే డేంజర్‌లో పడతారు..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం.. దీనికోసం మంచి ఆరోగ్యకరమైన .. పోషకరమైన ఆహారం తీసుకోవాలి.. అయితే.. మనం తిన్న వెంటనే కొన్ని పనులు చేస్తాము.. వాటివల్ల ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది.. తిన్న వెంటనే మనం చేసే కొన్ని తప్పులతో ఏరికోరి అనారోగ్యాన్ని తెచ్చుకుంటున్నట్లేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం.. దీనికోసం మంచి ఆరోగ్యకరమైన .. పోషకరమైన ఆహారం తీసుకోవాలి.. అయితే.. మనం తిన్న వెంటనే కొన్ని పనులు చేస్తాము.. వాటివల్ల ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది.. తిన్న వెంటనే మనం చేసే కొన్ని తప్పులతో ఏరికోరి అనారోగ్యాన్ని తెచ్చుకుంటున్నట్లేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి.. మనం తరచుగా తిన్న వెంటనే ఇలాంటి పనులు కొన్ని చేస్తాము.. వాటినే అలానే కంటిన్యూ చేస్తే ఆ తర్వాత మనం చింతించాల్సి వస్తుందని.. అలాంటి



అలవాట్లు మన ఆరోగ్యానికి ప్రయోజనం కంటే హానిని ఎక్కువగా కలిగిస్తాయని.. ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. భోజనం చేసిన వెంటనే స్నానం చేయడం చాలా మందికి హానికరం కాదని అనిపించవచ్చు.. కానీ అది శరీరంపై దుష్ప్రభావాలను కలిగిస్తుంది. వాస్తవానికి, ఆహారాన్ని జీర్ణం చేయడానికి రక్త ప్రసరణ ప్రభావవంతంగా ఉండాలి. కానీ మీరు తిన్న వెంటనే స్నానం చేయడానికి వెళితే, అది రక్త ప్రసరణను నెమ్మదిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను నెమ్మదిస్తుంది. ఇది కడుపులో భారమైన అనుభూతిని కలిగిస్తుంది. అందువల్ల, భోజనం చేసిన వెంటనే స్నానం చేయడానికి తొందరపడకండి.. దీని కోసం అరగంట పాటు వేచి ఉండండి. తిన్న వెంటనే తేలికపాటి నడక ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. కానీ చాలా మంది ఆహారం జీర్ణం కావడానికి తిన్న వెంటనే వేగంగా నడవడం ప్రారంభిస్తారు. కొంతమందైతే ఏకంగా వ్యాయామం లాంటివి చేస్తారు. ఈ పద్ధతి జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల మీకు నీరసం లేదా వాంతులు కూడా వస్తాయి. అందువల్ల, తిన్న తర్వాత దాదాపు గంటసేపు నడవకుండా లేదా ఎటువంటి వ్యాయామం చేయకుండా ఉండటానికి ప్రయత్నించండి. దీని తర్వాత, మీరు దాదాపు 20 నిమిషాలు నెమ్మదిగా నడవవచ్చు.. తరువాత స్పీడ్ వాక్ చేయవచ్చు. భోజనం తర్వాత అందరూ విశ్రాంతి తీసుకోవాలని కోరుకుంటారు. కానీ చాలా త్వరగా పడుకోవడం వల్ల మీ కడుపులోని ఆమ్లం మీ అన్నవాహికలోకి వెళ్లి, మీరు భరించలేని మంటతో బాధపడతారు. ఈ పరిస్థితిని మనం గుండెల్లో మంట అంటాము. మీరు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, నిటారుగా కూర్చోవడానికి ప్రయత్నించండి. ఇది ఆమ్లం మీ అన్నవాహికలోకి వెళ్లకుండా నిరోధిస్తుంది.. ఇది గుండెల్లో మంట, ఉబ్బరాన్ని నివారిస్తుంది. భోజనం తర్వాత పడుకునే బదులు, కొద్దిసేపు నడవడానికి ప్రయత్నించండి. చాలా మంది భోజనం చేసిన వెంటనే వేడి టీ లేదా కాఫీ తాగడానికి ఇష్టపడతారు. దీనివల్ల వారు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ వాస్తవానికి అలా చేయడం వల్ల వారి ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అలా చేయడం వల్ల శరీరం ఐరన్, ఇతర ముఖ్యమైన ఖనిజాలను గ్రహించే సామర్థ్యంపై ప్రభావం చూపుతుంది. టీలో ఉండే టానిన్ ఇనుము శోషణకు ఆటంకం కలిగిస్తుంది. మీ శరీరంలో ఐరన్ లోపం ఉంటే లేదా రక్తహీనత ప్రమాదం ఉంటే, భోజనం చేసిన వెంటనే టీ తాగే ముందు మీరు ఒక గంట వేచి ఉండాలి. చాలా మంది భోజనం తర్వాత పొగ తాగడానికి ఇష్టపడతారు. అలా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని వారు నమ్ముతారు.. కానీ నిజం ఏమిటంటే మీ శరీరం ఎక్కువ హానికరమైన అంశాలను గ్రహిస్తుంది. ఇది మాత్రమే కాదు, ధూమపానం జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. దీనివల్ల కడుపు ఆహారాన్ని జీర్ణం చేసుకునే సామర్థ్యం కూడా ప్రభావితమవుతుంది. ఇది ఎక్కువ ఆమ్ల ఉత్పత్తికి దారితీస్తుంది. మీరు దీన్ని నివారించాలనుకుంటే, ధూమపానం పూర్తిగా మానేయండి. ఇది మీ కడుపు, ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతుంది.

## రాత్రి భోజనం తర్వాత చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకోండి..!



ఇటీవలి కాలంలో చక్కెర వినియోగం బాగా తగ్గిపోయింది. చక్కెరకు బదులుగా చాలా మంది బెల్లాన్ని ఉపయోగిస్తున్నారు. బెల్ల తినడం వల్ల శరీరానికి చక్కెర కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సైతం చెబుతున్నారు. ప్రతిరోజూ రాత్రి భోజనం తరువాత చిన్న బెల్లం ముక్క తినడం వల్ల శరీరానికి అమృతంలా పనిచేస్తుందని అంటున్నారు. భోజనం తర్వాత బెల్లం తినడం వల్ల గ్యాస్, అజీర్ణం, అసిడిటీ వంటి కడుపు సమస్యలు తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట చిన్న బెల్లంముక్క తినడం వల్ల జలుబు, దగ్గు, కఫం వంటి వ్యాధులు కూడా తగ్గుతాయని అంటున్నారు. అంతేకాదు.. గ్లాస్ పాలలో బెల్లం వేసుకుని తాగితే శరీరానికి ఎక్కువ పోషకాలు అందుతాయని అంటున్నారు. బెల్లంలో సహజ ఫైబర్, ఎంజైమ్‌లను సమృద్ధిగా ఉంటాయి. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో ఉపయోగపడుతుంది. అంతే కాకుండా గ్యాస్ట్రిక్ రసాల ఉత్పత్తిని కూడా నియంత్రిస్తుంది. దీంతో గ్యాస్, గుండెల్లో మంట, అసిడిటీ వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. బెల్లం తినటం వల్ల గొంతుకు ఉపశమనం కలిగిస్తుంది. చిన్న బెల్లం ముక్క తినటం వల్ల శరీరం నుండి విష వ్యర్థాలను బయటకు పంపుతుంది. కాలేయం, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మీకు మలబద్ధకం సమస్య ఉంటే గనక తిన్న తర్వాత ఖచ్చితంగా బెల్లం తినండి. దీనిలో ఉండే సహజ లక్షణాలు ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తాయి. బెల్లం ఐరన్‌కు మంచి మూలం. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు, రక్తహీనతతో బాధపడేవారు ఖచ్చితంగా బెల్లం తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు..బెల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు , ఖనిజాలు శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలను దరిచేరకుండా చేస్తుంది. చర్మ సౌందర్యానికి కూడా బెల్లం చాలా మంచిది. ప్రతిరోజూ కొద్దిగా బెల్లం తినడం వల్ల మొటిమలు తొలగిపోతాయి. బెల్లంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఔషధంగా పనిచేస్తుంది. మలబద్ధకం నివారించడానికి రాత్రి పడుకునే ముందు బెల్లం తినడం ఈ రోజు నుండే ప్రారంభించండి.


## నానబెట్టిన ధనియాల నీటిని రెగ్యులర్‌గా తాగండి..



ప్రతి వంటింట్లోనూ కచ్చితంగా ఉండే మసాలా దినుసుల్లో ధనియాలు ఒకటి. ధనియాల పొడిని దాదాపు అన్ని వంటకాల్లో విరివిగా వాడుతుంటారు. వంటకు మంచి రుచిని అందించే ధనియాలు ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి ధనియాలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఆ మర్నాడు ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా.? ఖాళీ కడుపుతో ఇలా నానబెట్టిన దనియాల నీళ్లు తాగటం వల్ల మెరుగైన జీర్ణక్రియను అందించడం నుంచి మరెన్నో ప్రయోజనాలు అందుతాయని ఆయుర్వేదం చెప్తోంది. ధనియాల్లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది రెటినాల్ హెల్త్‌కి సపోర్ట్ చేస్తుంది. దీంతో కంటి సమస్యలు దూరమవుతాయి. కంటి చూపు మెరుగవుతుంది. ధనియాల నీటిలో విటమిన్? ఎ, సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్?ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. రాత్రంతా నానబెట్టిన ధనియాల నీటిని పరగడుపునే తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్?లో ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. డయాబెటిస్ ఉన్నవారు ఈ నీటిని తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు. ధనియాల నీటిలో చెడు కొలెస్ట్రాల్?ను కంట్రోల్ చేసే లక్షణాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గట్ హెల్త్‌కి మంచి ప్రయోజనాలు అందిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ సొంతమవుతుంది. కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. హెల్తీ గట్‌ని ప్రమోట్ చేస్తుంది. మెగ్నీషియం, కాల్షియం వంటి మినరల్స్ ధనియా నీటిలో ఉంటాయి. ఇవి బోన్స్ హెల్త్?ని ఇంప్రూవ్ చేస్తాయి. పోషకాల లోపాలను భర్తీ చేస్తాయి. ధనియవాటర్ ఇలా క్రమం తప్పకుండా తాగితే థైరాయిడ్ లక్షణాలు తగ్గుతాయి. 1 టేబుల్ స్పూన్ ధనియాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే తాగటం వల్ల థైరాయిడ్ నియంత్రణలో సాయపడుతుంది. అలాగే, ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని కాపాడే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి హెల్తీ స్కిన్?ని, మచ్చలు లేని చర్మాన్ని అందిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నవారు బరువు తగ్గే ప్రయత్నంలో ఈ ధనియాల నీరు తాగటం మంచి ఫలితాన్నిస్తుంది. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. ఇది శరీరంలోని కొవ్వుని కాలుస్తుంది. దీనిని రెగ్యులర్‌గా తాగితే శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోయి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది.

## ఈ లక్షణాలు కనిపిస్తే ముప్పు ఉన్నట్టే..


ఆధునిక జీవనశైలిలో బ్రెయిన్ స్ట్రోక్ (సెరెబ్రోవాస్కులర్ యాక్సిడెంట్) అత్యంత ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం, ప్రతి నలుగురిలో ఒకరు తమ జీవితకాలంలో స్ట్రోక్‌కు గురయ్యే అవకాశం ఉంది. సరైన సమయంలో లక్షణాలను గుర్తించి, తక్షణమే చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడటంతో పాటు వైకల్యాన్ని నివారించవచ్చు. ఇందుకోసం ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసరం. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమాన్ని



నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వైద్యులు సుభాష్ కౌల్, పి. విజయ, జి. ఉష, సలీల్ పాల్గొని ప్రసంగించారు. బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లక్షణాలను గుర్తించే విధానం, స్ట్రోక్ వచ్చినప్పుడు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై వారు కీలక విషయాలను చర్చించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం. మెదడుకు రక్త సరఫరా అకస్మాత్తుగా ఆగిపోయినా లేదా మెదడులోని రక్తనాళం పగిలిపోయినా బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. దీనివల్ల మెదడు కణాలు దెబ్బతిని, శాశ్వత వైకల్యం లేదా ప్రాణాపాయం సంభవించవచ్చు. స్ట్రోక్ లక్షణాలను గుర్తించి, 4 గంటల్లోపు రోగిని ఆసుపత్రికి చేర్చగలిగితే, త్రోంబోలిసిస్ వంటి చికిత్సల ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చు. అంతేకాదు, దీనివల్ల ఏర్పడే శాశ్వత వైకల్యాన్ని కూడా నివారించవచ్చు. బ్రెయిన్ స్ట్రోక్‌ను సకాలంలో గుర్తించి చికిత్స చేయడం వల్ల స్ట్రోక్‌ను నివారించవచ్చని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ వైద్యులు చెబుతున్నారు. ఈ మేరకు వారు హైదరాబాద్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



# సినిమా





## ‘భళ్లాలదేవ’ నేనే చేయాల్సింది.. అందుకే ఆ పాత్ర వద్దనుకున్నా: జయసుధ తనయుడు

హైదరాబాద్: సినీ ప్రేక్షకులను విశేషంగా అలరించిన చిత్రాల్లో ‘బాహుబలి’ ఒకటి. ప్రభాస్, రానా, అనుష్క, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ కీలక పాత్రల్లో రూపొందిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఎస్.ఎస్.రాజమౌళి విజువల్ వండర్‌గానూ ప్రశంసలు అందుకుంది. ఇందులో ప్రతినాయకుడు భళ్లాలదేవుడి పాత్రలో రానా నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పాత్ర కోసం నటి జయసుధ తనయుడు నిహార్ కపూర్‌ను కూడా చిత్ర బృందం ఎంపిక చేసిందట. రెండు, మూడు వారాల పాటు ‘బాహుబలి’ మూవీ కోసం శిక్షణ తరగతులకు కూడా హాజరైనట్లు నిహార్ తాజా ఇంటర్వ్యూలో పంచుకున్నారు. “మొదట భళ్లాల దేవుడి పాత్రను రానానే చేయాల్సింది. ఆయన డేట్స్ కుదరకపోవడం వల్ల నన్ను సంప్రదించారు. నేను ఓకే చెప్పాను. దాదాపు నాలుగు వారాలు ట్రైనింగ్ సెషన్స్‌లోనూ పాల్గొన్నా. ఆ తర్వాత ‘ఈ పాత్ర రానా చేస్తానని చెప్పారు. మీరు కాలకేయ పాత్ర చేస్తారా’ అని చిత్ర బృందం అడిగింది. నేను ఆలోచనలో పడ్డా. కాలకేయుడి పాత్రకు సంబంధించిన ఒక క్యారికేచర్ చూపించారు. పాత్ర డిజైనింగ్ ఇలా ఉంటుందని వివరించారు. ఎక్కువగా ప్రొస్థటిక్ మేకప్ వేశారు. ఇదే విషయాన్ని అమ్మ వద్ద ప్రస్తావిస్తే, ‘నీ మొదటి సినిమా ఫేస్ కూడా సరిగా కనిపించటం లేదు. బాడీ కూడా కవర్ అయిపోతోంది. ప్రేక్షకులు గుర్తించరు’ అని సలహా ఇచ్చారు. దాంతో చేయనని చెప్పా. ఆ పాత్రను నటుడు ప్రభాకర్ చేశారు. క్యారికేచర్‌తో పోలిస్తే, తెరపై ఆ పాత్ర పూర్తిగా మారిపోయింది. ఇది చిన్న విషయం కాకపోయినా ఆ పాత్ర చేయనందుకు నేనేమీ బాధపడలేదు. మొదటి నుంచి దర్శకుడు రాజమౌళినే అన్ని విషయాలు నాతో నేరుగా మాట్లాడారు. ఆ తర్వాత సరదాగా రమ్మని షూటింగ్‌కు రమ్మని పిలిస్తే, రెండుసార్లు వెళ్లాను” అని నిహార్ వివరించారు. ‘బాహుబలి’ విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మూవీ రెండు భాగాలను కలిపి ‘బాహుబలి: ది ఎపిక్’ పేరుతో ఒకే సినిమాగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. అక్టోబరు 31న ‘బాహుబలి: ది ఎపిక్’ను విడుదల చేయనున్నారు.

## కనీసం వాటర్ బాటిల్ పట్టుకెళ్లనివ్వండి



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఎంతో బాగుందనే టాక్ వస్తే తప్పితే కొత్త సినిమా చూసేందుకు జనాలు థియేటర్లకు వెళ్లట్లేదు. అయితే ఇలా జరగడానికి మరో కారణం కూడా ఉంది. ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్‌కి అలాంటి అనుభవమే ఎదురైంది. ఈ మేరకు ట్వీట్ చేయడంతో సదరు విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మిగతా చోట్ల ఏమో గానీ తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు చాలా థియేటర్లలో పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లు కళ్లు చెదిరేలా ఉంటాయి. తాజాగా ఓ సినిమా చూసేందుకు థియేటర్‌కి వెళ్లిన నిఖిల్ కూడా తినుబండరాల ధరలు చూసి షాకయ్యాడు. తను కొన్న టికెట్ రేటు కంటే వీటికే ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చిందని ట్విటర్‌లో చెప్పుకొచ్చాడు. కనీసం వాటర్ బాటిల్ పట్టుకుని వెళ్లేందుకైనా అనుమతించాలని రిక్వెస్ట్ చేశాడు. ఈ విషయంలో డిస్ట్రిబ్యూషన్ సర్కిల్ కాస్త దృష్టి పెడితే బాగుంటుందని, అప్పుడే జనాలు థియేటర్లకు వస్తారని అన్నాడు. కొన్నిరోజుల ముందు నిర్మాత నాగవంశీ కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇదే విషయమై తన అనుభవాన్ని బయటపెట్టారు. తలో రెండు పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ ఏకంగా రూ.1000కి పైనే అయ్యాయని అన్నారు. దీంతో ఇప్పుడీ విషయం మరోసారి చర్చనీయాంశమైంది. ప్రస్తుతం టాలీవుడ్ నిర్మాతలు.. జనాలు థియేటర్లకు రావట్లేదని తెగ బాధపడిపోతున్నారు. అయితే కంటెంట్ విషయంలో దృష్టి పెట్టడంతో పాటు వీటి రేట్లు కూడా అందుబాటులో ఉంటేనే జనాలు కాస్తోకూస్తో రావడానికి ఆసక్తి చూపిస్తారు. లేదంటే మాత్రం పూర్తిగా ఓటీటీలకు అలవాటు పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.



## రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల బహుమతి

గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్ తెలంగాణ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. హైదరాబాద్ బోనాల పండుగ సందర్భంగా ఈ ప్రకటనను విడుదల చేసింది. ‘నాటు నాటు’ పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన అనంతరం ఈ పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్‌పై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా అతడు తెలంగాణ పాటలను ప్రోత్సహిస్తున్న సందర్భంగా ఈ నగదుని ప్రకటించింది ప్రభుత్వం.



## రావణుడిగా మా నాన్నను తప్ప ఎవరినీ ఊహించుకోలేను

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప అని అందరికీ తెలుసు. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్ వంటి భారీ తారాగణంతో ఈ సినిమా తీశాడు. అందులో తనే కన్నప్ప పాత్రను పోషించాడు. మహాభారత్ సీరియల్ డైరెక్ట్ చేసిన ముకేశ్ కుమార్ ఈ చిత్రాన్ని అందంగా తెరకెక్కించాడు. జూన్ 27న విడుదలైన ఈ మూవీకి పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. ఇటీవల రాష్ట్రపతి భవన్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అయితే విష్ణు.. కన్నప్ప కంటే ముందు రామాయణాన్ని వెండితెరపై ఆవిష్కరించాలని ప్రయత్నించాడట! తాజాగా ఓ ఇంటర్వ్యూలో విష్ణు మంచు మాట్లాడుతూ.. రావణుడి పుట్టుక నుంచి చావు వరకు ఏమేం జరిగిందనే కథంతా నా దగ్గరుంది. దీనిపై సినిమా తీయాలని నేను గతంలోనే అనుకు న్నాను. ఈ ప్రాజెక్టులో సూర్య రాముడిగా నటిస్తే బాగుంటుందను కున్నాను. ఇదే విషయం గురించి మాట్లాడేందుకు 2009లో సూర్యను కూడా సంప్రదించాను. రాఘవేంద్రరావును డైరెక్టర్‌గా అనుకున్నాను. అయితే రాఘవేంద్రరావుకు నేను హనుమంతుడి రోల్ చేయడం ఇష్టం లేదు. ఇంద్రజిత్తుడి పాత్ర చేస్తే బాగుంటుందన్నారు. రావణుడి పాత్ర మా నాన్న పోషించాల్సింది. స్క్రిప్టు.. డైలాగులు అన్నీ పూర్తయ్యాయి, కానీ బడ్జెట్ సమస్య వల్ల సినిమా పట్టాలెక్కలేదు. భవిష్యత్తులో రామాయణ మూవీ చేస్తానో, లేదో కూడా తెలీదు! ఒకవేళ చేయాల్సి వస్తే మాత్రం రాముడిగా మళ్లీ సూర్యనే ఎంపిక చేసుకుంటాను. సీతగా ఆలియాభట్‌ను సెలక్ట్ చేస్తాను. రావణుడిగా మా నాన్నను కాకుండా ఎవరినీ ఊహించుకోలేను. హనుమంతుడి పాత్ర నేనే చేస్తాను. ఇంద్రజిత్తుగా సూర్య సోదరుడు కార్తీ, లక్ష్మణుడిగా కళ్యాణ్ రామ్, జటాయువుగా సత్యరాజ్ చేస్తే బాగుంటుంది అని విష్ణు చెప్పుకొచ్చాడు.

**భారీ బడ్జెట్‌తో బాలీవుడ్‌లో రామాయణ**

ప్రస్తుతం బాలీవుడ్‌లో రామాయణ సినిమా తెరకెక్కుతోంది. నితేశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్నారు. యష్ రావణుడిగా కనిపించనున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ కోసం దాదాపు రూ.4000 కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీంతో భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా రామాయణ నిలిచింది. ఈ మూవీ మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి రిలీజ్ చేయనున్నారు.



## పవన్ సినిమాలో రాశీ ఖన్నా?

టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు సమాచారం. అయితే ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ‘గబ్బర్ సింగ్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ‘ఉస్తాద్ భగత్ సింగ్’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపునకు ముహూర్తం ఖరారు?

**న్యూఢిల్లీ:** కాలిన నోట్ల కట్టల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు పదవి నుంచి ఉద్వాసన పలికే సమయం ఆసన్నమైంది. రేపటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందే జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసన ద్వారా తొలగించే ప్రక్రియపై 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు పెట్టినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా ప్రకటించారు.

**ఇంట్లో కాలిన నోట్ల కట్టలు.. విచారణకు సుప్రీం**

ఈ ఏడాది మార్చి నెలలో జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున కాలిన నోట్ల కట్టలు వెలుగులోకి వచ్చాయి. దీంతో జస్టిస్ వర్మపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే అంశంపై సుప్రీం కోర్టు త్రిసభ్య కమిటీతో విచారణ చేపట్టింది. ఈ విచారణలో కాలిన నోట్ల కట్టలు జస్టిస్ యశ్వంత్ వర్మవేనన్న సాక్షులు,ఆధారాలు వెలుగులోకి వచ్చాయి.

**అభిశంసన చర్యలు**

వీటిని పరిగణలోకి తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం నియమించిన త్రిసభ్య కమిటీ సైతం జస్టిస్ వర్మను అభిశంసన ద్వారా తొలగించాలని సిఫారసు చేసింది. త్రిసభ్య కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టిన జస్టిస్‌వర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కమిటీ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే తనపై అభిశంసన చర్యలు ప్రారంభించాలంటూ అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చేసిన సిఫార్సులను సైతం సవాలు చేశారు.

**త్రిసభ్య కమిటీ రిపోర్టుపై సవాలు**



నోట్ల కట్టల వ్యవహారంలో తన వాదన పూర్తిగా వినకుండానే నివేదిక రూపొందించారని అంతర్గత ఎంక్వైరీ కమిటీ తీరును ఆయన తప్పుపట్టారు. ఈ దర్యాప్తులో లోపాలు ఉన్నాయని స్పష్టం చేశారు. తనకు వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాధారాలు కమిటీకి లభించలేదన్నారు.

**ఏకమైన అధికార,ప్రతి పక్షాలు**

తనను దోషిగా తేల్చాలన్న ముందస్తు వ్యూహంతోనే నివేదిక సిద్ధంగా చేశారని విమర్శించారు. తనపై దర్యాప్తు ప్రక్రియ మొత్తం రాజ్యాంగవిరుద్ధంగా సాగిందని, తన ప్రాథమిక హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదికపై తాను అధికారికంగా స్పందించకముందే దాన్ని మీడియాకు లీక్ చేశానని, తన ప్రతిష్టను దెబ్బతీయాలన్న కుట్ర జరిగిందని జస్టిస్ వర్మ మండిపడ్డారు. అందుకే ఈ నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయినప్పటికీ జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టేందుకు అధికార,ప్రతి పక్షాలు ఏకమయ్యాయి.

**అభిశంసన తీర్మానం ద్వారా**

భారత రాజ్యాంగం ప్రకారం.. అవినీతి ఆరోపణల ఆధారంగా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా మాత్రమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుండి తొలగించవచ్చు.అటువంటి ఘటనల్లో అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యుల మద్దతు లేదంటే లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యుల మద్దతు ఉంటేనే ఆమోదిస్తారు. ఈ తీర్మానాన్ని ఆమోదించడానికి సభలోని మూడింట రెండు వంతుల ఎంపీల మద్దతు అవసరం.

**మంత్రి కిరణ్ రిజిజు ఏమన్నారంటే?**

ఇప్పుడు ఇదే పద్దతిలో జస్టిస్ వర్మ తొలగింపునకు అధికార,ప్రతిపక్ష లోక్ సభ,రాజ్య సభ సభ్యులు సంతకాలు పెట్టారు. న్యాయవ్యవస్థలో అవినీతి అనేది చాలా సున్నితమైన విషయం. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉన్నాయి. వర్షాకాల సమావేశంలో జస్టిస్ యశ్వంత్ వర్మపై ప్రభుత్వం అభిశంసన తీర్మానాన్ని ప్రవేశ పెట్టనున్నాం' అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

**అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం**

ఈ అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు పరస్పరం విభేదిస్తుంటాయి. కానీ న్యాయవ్యవస్థలో అవినీతి వంటి సున్నితమైన అంశంపై పార్టీలకు అతీతంగా స్పందించడం, ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలుస్తూ.. 100 మంది ఎంపీలు అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయడం, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సహా 35 మంది కాంగ్రెస్ ఎంపీలు సైతం సంతాలు చేసినట్లు సమాచారం.

# తప్పుడు ప్రచారం తగదు

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తప్పుపట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్యలు చేశారు.
'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే పాశ్చాత్య మీడియా సంస్థలకు ఏఏఐబీ విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు. జూన్ 12న జరిగిన ఘోర దుర్ఘటనపై పైలట్ల తప్పదమే ముఖ్య కారణమన్న విధంగా వెస్ట్రన్ మీడియా కథనాలు వెలువరించింది. రెండు ఇంజన్లకూ వెళ్లే ఇంధనాన్ని కంట్రోల్ చేసే స్విచ్‌లను కెప్టెన్ ఆపేసినట్టు ఒక యూఎస్ అధికారిని ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తోసిపుచ్చింది. అంతర్జాతీయ మీడియాకు చెందిన కొందరు ఎలాంటి నిర్ధారణ లేకుండానే బాధ్యత లేని కథనాలు ప్రచురిస్తున్నారని, దర్యాప్తు కొనసాగుతుండగా ఇలాంటి కథనాలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొంది. తుది నివేదిక వచ్చేంత వరకూ మీడియా సంస్థలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసింది. బోయింగ్ 787-8 కుప్పకూలిన దుర్ఘటనలో విమానంలోని 241 మందితోపాటు కుప్పకూలిన ప్రదేశంలోని 19మంది మృతిచెందారు. భారతదేశ విమానయాన చరిత్రలోనే ఇది ఘోర దుర్ఘటనగా నిలిచింది.



# మళ్లీ మా నాన్నే సీఎం

**పాట్నా:** త్వరలో జరుగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, తన తండ్రి నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన కుమారుడు నిషాంత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు నితీష్ ఎంతో చేశారని, ప్రజలు ఎన్డీయేను గెలిపించి మరోసారి ప్రజాసేవ చేసే అవకాశం ఆయన కల్పిస్తారని పాట్నాలో ఆదివారంనాడు మీడియాతో మాట్లాడుతూ నిషాంత్ చెప్పారు. 'మళ్లీ మా నాన్నగారే సీఎం అవుతారు. ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటు చేస్తుంది. మేము గట్టి మెజారిటీతో గెలుస్తాం. గత 20 ఏళ్లుగా ఆయన చేసిన సేవలు, పనులకు గుర్తింపుగా మరోసారి నితీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారనే నమ్మకం నాకుంది' అని నిశాంత్ తెలిపారు.

**ఈ ఏడాది చివర్లో ఎన్నికలు**

ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందించిన 75 ఏళ్ల నితీష్ కుమార్ మరోసారి అధికారాన్ని ఆశిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ భాగస్వామిగా ఉన్నాయి. ఈసారి నితీష్ కుమార్ ఇండియా కూటమి నుంచి గట్టిపోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది. తేజస్వి యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్, కాంగ్రెస్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ, వామపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయి. నితీష్ పాపురాలిటీ తగ్గుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు ఆయన సారథ్యం వహించకపోవచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే బీహార్‌లో ఎన్డీయేకు నితీష్ సారథ్యం వహిస్తారని బీజేపీ స్పష్టత ఇచ్చింది. నితీష్ కుమార్ 2013లో ఎన్డీయేను విడిచిపెట్టి తన చిరకాల ప్రత్యర్థి లాలూ ప్రసాద్ యాదవ్‌తో చేతులు కలిపారు. 2017లో ఆర్జేడీని వీడి తిరిగి ఎన్డీయేలోకి వచ్చారు. 2022లో తిరిగి ఎన్డీయేతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో కలిసారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మరోసారి ఆయన పీఎం మోదీ క్యాంపులోకి వచ్చిచేరారు.



# 'ఆ టైమ్‌లో కిటికీలు తెరిచే ఉంచొచ్చు'

**న్యూఢిల్లీ:** విమాన ప్రయాణికులకు ఆహ్లాదం కలిగించే వార్త ఇది. ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో కిటికీలో నుంచి బయటకు చూడాలనే ప్రయాణికుల ఆశ నెరవేరనున్నది. భారత వైమానిక దళంలోని జాయింట్ యూజర్ ఎయిర్ పోర్టలలో (జేయూఏఎస్))విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను మూసివేసి ఉంచాలనే నిబంధనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ఉపసంహరించుకుంది.అయితే, విమానాశ్రయాలలో గ్రౌండ్ లేదా ఏరియల్ ఫోటోగ్రఫీపై నిషేధం కొనసాగుతుంది. పలు భద్రతా కారణాల దృష్ట్యా గతంలో టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను కిందికి ఉంచాలంటూ డీజీసీఏ అన్ని వాణిజ్య, చార్టర్, ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లకు సూచించింది. ఈ సూచన ముఖ్యంగా ఇండో-పాక్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఎయిర్‌బేస్‌లను ఉద్దేశించి చేశారు. ఇప్పుడు ఈ నియమాన్ని సడలించారు. అయితే ఫోటోలు, వీడియోలు తీయడంపై గల నిషేధం భద్రతా కారణాల దృష్ట్యా అలాగే కొనసాగనుంది. ప్రయాణికులు తమ ప్రయాణంలో ఫోటోలు లేదా వీడియోలు తీయకూడదని డీజీసీఏ కోరింది. భారత వైమానిక దళం సూచనల ప్రకారం, భద్రత దృష్ట్యా ఫోటోగ్రఫీపై నిషేధం చాలా ముఖ్యమైనదని డీజీసీఏ స్పష్టం చేసింది. టేకాఫ్, ల్యాండింగ్ లేదా విమానం రన్‌వేపై ఉన్నప్పుడు ప్రయాణికులను ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి అనుమతించరు. ఈ నియమం ముఖ్యంగా జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్టులు అని పిలిచే ఐఏఎఫ్ ఎయిర్‌బేస్‌లకు వర్తిస్తుంది. పౌర, సైనిక విమాన కార్యకలాపాలు ఈ విమానాశ్రయాలలో కొనసాగుతాయి. పఠాన్‌కోట్, శ్రీనగర్, ఆగ్రా, బరేలీ, గ్వాలియర్ తదితర ఎయిర్‌బేస్‌లలో ఫోటోగ్రఫీపై నిషేధం వర్తిస్తుంది.



## ఆదిత్య థాకరే, ఫడ్నవిస్ మంతనాలు ఊపందుకున్న ఊహాగానాలు



**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు కొత్తమీ కాదు. ఠాక్రే సోదరులు కలుస్తారంటూ కొద్దికాలంగా చెలరేగుతున్న ఊహాగానాలు ఇటీవల ఒకే వేదికపై ఉద్ధవ్, రాజ్ ఠాక్రే కలుసుకోవడంతో తెరిపిన పడ్డాయి. అయితే తాజాగా ఉద్ధవ్ ఠాక్రే, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు తెరలేచింది. ఇందుకు బలం చేకూరుస్తూ ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలోని ఓ హొటల్‌లో కలుసుకున్నట్టు సమాచారం. తొలుత ఆదిత్య ఠాక్రే శనివారం సాయంత్రం బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని సోఫిటెల్ హొటల్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికి హొటల్‌కు ఫడ్నవిస్ వచ్చారు. అక్కడ ఇద్దరు నేతలు 'రహస్య' సమావేశం జరిపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) మాత్రం ఫడ్నవిస్ హొటల్‌కు వెళ్లడం నిజమేనని, అయితే ఆయన ఆదిత్యను కలుసుకోలేదని తెలిపింది. వేర్వేరు కార్యక్రమాలకు కోసం వారిద్దరూ వచ్చారని, వారిమధ్య ఎలాంటి సమావేశం చోటుచేసుకోలేదని సీఎం కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ పొత్తు ఉంది. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యూబీటీ) విపక్ష మహా వికాస్ అఘాడిలో భాగంగా శరద్‌పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్‌తో పొత్తు కలిగి ఉంది. కాగా, శనివారం సాయంత్రం ఆదిత్య ఠాక్రే, ఫడ్నవిస్ సమావేశం కావడం యాదృచ్ఛికం కాకపోవచ్చని పలువురు శివసేన (యూబీటీ), బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. బీజేపీ, శివసేన (యూబీటీ) తిరిగి చేతులు కలిపితే అది ఆశ్చర్యకరమైన పరిణామం కాదనీ, 2019లోనూ ఈ పరిణామం జరిగిందని ఎన్‌సీపీ-ఎస్పీ నేత ప్రశాంత్ జగ్‌తప్ తెలిపారు. మహారాష్ట్రలో ఏదైనా జరగవచ్చని, 2019 తర్వాత కూడా అనేక అనూహ్య పరిణామాలను చూశామని చెప్పారు. రెండు పార్టీలు తిరిగి కలవాలని నిర్ణయిస్తే మహారాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోయేదేమీ ఉండదన్నారు. అయితే, శివసేన (యూబీటీ) వర్గం మహా వికాస్ అఘాడితోనే ఉండొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. లేదంటే ప్రజలను వంచించినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు.

**ఫడ్నవిస్ ఆహ్వానం**


ఈ వారం ప్రారంభంలో శాసన మండలిలో అంబాదాస్ దాన్వే ఫేర్‌ఫెల్ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవిస్ సైతం ఉద్ధవ్ తమ వైపు వస్తే స్వాగతిస్తామని అన్నారు. 2029 వరకూ తాము అక్కడకు (విపక్షం వైపు) వెళ్లే అవకాశం లేదని, ఉద్ధవ్ ఈవైపు (అధికార పక్షం) వచ్చే విషయం ఆలోచించుకోవచ్చని అన్నారు.

## నేను డీకే పేరు చెప్పాలా? మీరు నాకు సూచిస్తారా?



కర్ణాటక సీఎం మార్పు అంశంపై గత కొన్ని రోజులుగా జోరుగా చర్చ నడుస్తోంది. సీఎం సిద్ధరామయ్యను మార్చే అవకాశం ఉందని, ఆ స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం కల్పించడానికి రంగం సిద్ధమైందంటూ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. అయితే దీనిపై సిద్ధరామయ్య కానీ, డీకే శివ కుమార్ కానీ ఇప్పటివరకూ ఎటువంటి ప్రకటన చేయలేదు. అయితే నిన్న (శనివారం, జూలై 19వ తేదీన) మైసూర్ జిల్లాలో జరిగిన పార్టీ ఈవెంట్‌లో ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తిని సీఎం సిద్ధరామయ్య బహిరంగంగానే వెళ్లగక్కారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ పేరును పేర్కొనాలనే సూచనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను కీర్తించే క్రమంలో కొత్త ప్రాజెక్టులను ప్రకటించడంలో భాగంగా ఏర్పాటు చేసిన 'సాధన సమావేశం'లో సీఎం సిద్ధరామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా హాజరయ్యారు,. అయితే అత్యవసరంగా ఆయన బెంగళూరు బయల్దేరాల్సి ఉండటంతో వేదిక పైనుంచి ఉన్నపళంగా వెళ్లిపోయారు. అయితే సిద్ధరామయ్య ప్రసంగానికి సిద్ధమైన క్రమంలో పార్టీ ముఖ్యులను పరిచయం చేసే క్రమంలో డీకే పేరు ప్రస్తావించలేదు. అయితే డీకే, డీకే, డీకే అంటూ సభకు వచ్చిన జనం నుంచి స్పందన వచ్చింది. దీనిపై సిద్ధరామయ్యలో కోపం కట్టలు తెంచుకుంది. అదే సమయంలో డీకే పేరును మరిచిపోయారనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు చెందిన ఒక న్యాయవాది.. ఆ విషయాన్ని ఆయనకు తెలియజేసే ప్రయత్నం చేశారు. దీంతో సిద్ధరామయ్యకు కోపం మరింత ఎక్కువైంది. ' డీకే శివకుమార్ ఇక్కడ లేరు.. అవునా.. కాదా.. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. మీరు ఏ తరహా న్యాయవాది' అంటూ కాస్త స్వరం పెంచి మరీ సిద్ధరామయ్య అనడంతో ఇది పార్టీలోని, ప్రభుత్వంలో అంతర్గత లుకలుకల్ని బయటపెట్టింది.

## పార్టీ కన్నా దేశమే ముఖ్యం'



తిరువనంతపురం: 'నేను భారతదేశం గురించి మాట్లాడేటప్పుడు, మా పార్టీని ఇష్టపడే వారి కోసమే కాకుండా, భారతీయులందరి కోసం మాట్లాడతాను. ఎవరైనా సరే పార్టీ ప్రయోజనాల కన్నా దేశానికే ప్రాధాన్యత ఇవ్వాలని' కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ పిలుపునిచ్చారు. ఇందుకు ఉదాహరణగా దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, 'భారతదేశమే నశించిపోతే ఇక ఎవరు బతుకుతారు?' అని ప్రశ్నించారు. జాతీయ ఐక్యత అనేది రాజకీయ వైరాన్ని అధిగమించాలని థరూర్ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, కాంగ్రెస్ చేపడుతున్న దౌత్యపరమైన ప్రచారం, జాతీయవాద వైఖరిపై వస్తున్న విమర్శల నేపథ్యంలో శశి థరూర్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ 'దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు విభేదాలను పక్కన పెట్టి, భారతదేశం కోసం పనిచేయాలి. అప్పుడే మనమంతా శాంతియుతంగా జీవించగలం. నా దృష్టిలో దేశానికే ?తొలి ప్రాధాన్యత.. పార్టీలన్నీ దేశాన్ని మెరుగుపరచడానికి గల సాధనాలు. ఏ పార్టీకి చెందినవారైనా, ఆ పార్టీకి అనుగుణమైన మార్గంలో నడుచుకుంటూ మెరుగైన భారతదేశాన్ని రూపొందించేందుకు కృషిచేయాలి' అని అన్నారు. శశిథరూర్ తనపై వచ్చిన విమర్శలను తిప్పికొడుతూ ఈ విధమైన వ్యాఖ్యానాలు చేశారు. పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్ ఉగ్రవాద సంబంధాలు, భారత వైఖరిని అమెరికా వంటి దేశాలకు తెలియజేసేందుకు ఏర్పాటైన అఖిలపక్ష ప్రతినిధి బృందానికి శశిథరూర్ నాయకత్వం వహించారు. ఈ సమయంలో ఆయన ప్రసంగాలపై పలు విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పరోక్షంగా థరూర్‌ను లక్ష్యంగా చేసుకుని, కాంగ్రెస్ పార్టీ దేశానికే ప్రాధాన్యతనిస్తుందని, అయితే కొందరు ముందు ప్రధాని మోదీ, తరువాత దేశం అనే విధంగా వ్యాఖ్యానిస్తున్నారని ఆరోపించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.